13.3.56

Reg No. H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

నంపుటి 9 : సంచిక 72
వేదీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : మంగళవారం
13—3—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100403

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

నాగార్జున సాగర ప్రాజెక్టు

హైద్రాబాద్, మార్చి 12

రు. 133 కోట్లతో నిర్మించబడే నాగార్జున సాగర ప్రాజెక్టుకు భారత సేవక సమాజంద్వారా ప్రజా సహకారాన్ని సంపాదించు అవకాశాల పెదకుటకు నాగార్జునసాగర కంట్రోలుబోర్డు నిర్ణయించినది. కాంట్రాక్టర్లద్వారా ఇప్పుడు ప్రాజెక్టు ప్రాథమికపనులు చేపట్టబడినవి. మున్ముందు పని పెద్దపెట్టున చేపట్టబడినప్పుడు ఎక్కువ మంది కార్మికులు కావలసి ఉంటారు. అని నేడు అసెంబ్లీలో కార్మిక శాఖ ఉపమంత్రి తెలిపారు.

మరాట్వాడా ప్రాంత అభివృద్ధిపట్ల ప్రభుత్వ శ్రద్ధ లోపం

ఆంధ్ర-తెలంగాణాల లీనీకరణ

నెహ్రూ ప్రకటన తర్వాత అనుకూల్యత హెచ్చినదని ముఖ్యమంత్రి

హైద్రాబాద్, మార్చి 12

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లును ఏప్రిల్ నెలలో శాసనసభ చర్చించగలదని ముఖ్యమంత్రి డాక్టర్ బి. రామకృష్ణారావుగారు నేడు తెలిపారు.

హైద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించి ఇందలి భాషాప్రాంతాల పరిసర భాషా రాష్ట్రాలలో లీనంచేయాలని ముఖ్యమంత్రి క్రితం సమావేశములో ప్రతిపాదించిన తీర్మానంపై చర్చను రాష్ట్ర శాసనసభ నేడు వాయిదావేసినది- ఏప్రిల్ లో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లుతో పాటు ఈ తీర్మానాన్ని కూడా చర్చించవచ్చునని ముఖ్యమంత్రిహామీ ఇచ్చిన తర్వాత దీని చర్చవాయిదా వేయబడినది.

ముఖ్యమంత్రి తన తీర్మానంపై చర్చను వాయిదా వేయవలసినదిగా కోరుతూ బుధవారంనాడు తాము ఢిల్లీకోతున్నటుల తెలిపారు. బొంబాయి నగరంపైనుతో రాష్ట్రాలన్నియు మును హైద్రాబాదు శాసనసభలో 18 నుండి 147 మందివరకు బలపరచారని వీరిఅభిప్రాయాన్ని కేంద్రానికి నివేదింపగలమని అన్నారు.

ముఖ్యమంత్రి తాముఇచ్చిననమూనానంలో నిజామాబాద్ లో ప్రధాని నెహ్రూ విశాలాంధ్రనుగూర్చి ప్రకటనను చేసినతర్వాత వాతావరణం మారిందనిఅన్నారు.

కొద్ది పెట్టుబడి పరిశ్రమల బోర్డు

హెచ్.వి. అయ్యంగార్ అధ్యక్షతన రెండురోజుల సమావేశం

ఇందోర్, మార్చి 12

గతరాత్రి ఇక్కడ పూర్తి అయిన కొద్ది పెట్టుబడి పరిశ్రమల బోర్డు రెండురోజుల సమావేశంలో మోటైల్ వర్కుషాప్ యూనిట్లు పారిశ్రామిక ఎస్టేట్లు, పారిశ్రామిక సర్వీస్ కేంద్రాల ఏర్పాట్లు ఇనుము మరియు విద్యుద్శక్తి సరఫరా, పరపతి సౌకర్యాలు, ప్రభుత్వ పారిశ్రామిక శాఖలలో కొన్ని ప్రత్యేకమైన పనులలో శిక్షణఇచ్చుటకు గ్రాడ్యుయేట్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చుట.

ఈ సభలకు అధ్యక్షత వహించిన బోర్డు చైర్మన్ మరియు కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమలశాఖ కార్యదర్శి హెచ్.వి. అయ్యంగార్ చిన్న పరిశ్రమలకు ఇనుము మరియు ఉక్కుకోటాను హెచ్చించుటకు నిర్ణయింప బడినదని అన్నారు.

చిన్న పరిశ్రమలకు ఉక్కు ఇనుము నిరంతరము సరఫరా చేయుటకై రాష్ట్రప్రభుత్వాలు తగు నిల్వల ఉంచుకోవాలని బోర్డు సలహా ఇచ్చినది.

ఎలక్ట్రిసిటీ శాఖలో రిట్రెంచిమెంటు

ముఖ్యమంత్రికి కార్మిక ప్రతినిధుల మెమొరాండం

హైద్రాబాద్, మార్చి 12

ఐ. ఎన్. టి. యు. సి. హైద్రాబాద్ శాఖ అధ్యక్షులు టి. అంజయ్య రాష్ట్ర ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. సింగారం తనకు 9 వ తేదీన ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారినిమంత్రిమండలిలో కలసి ఒక మెమొరాండమును అందచేశారు. మెమొరాండంలో తెలుపబడినవిషయాల సానుభూతితో పరిశీలింపగలనని అన్నారుముఖ్యమంత్రి.

అంతకు రెండు రోజులకు ముందు పి. సింగారం, కమరుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలసి ఈ విషయాలనే చర్చించారు.

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఉద్యోగులలో కొందరికి ఇవ్వబడిన రిట్రెంచ్‌మెంట్ నోటీసులు సక్రమ పద్ధతిలో లేవని కార్మిక నాయకుల అభిప్రాయమై ఉన్నది. ఈ శాఖయొక్క సర్వీసుకండీషన్లు సరతులు స్క్రూటినీ చేయవలసి ఉన్నాయి. వీరి ఉద్యోగులు తొలగింపబడుతుండటంపట్ల కార్మిక నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

(ఎ-ఎన్-ఎస్)

పోలీస్ స్టేషన్ నిర్మాణం

హైద్రాబాద్, మార్చి 12

అదిలాబాద్ జిల్లాలోని బేలాలో పోలీస్ స్టేషన్ బిల్డింగునిర్మాణానికై శాంక్షనిచ్చిన సంవత్సరాల క్రితం కాంట్రాక్టు ఇవ్వబడినను ఇంతవరకు పూర్తి కాలేదు. రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈవిషయం ప్రస్తావనకు వచ్చింది.

బడ్జెటు సాధారణ చర్చలో సభ్యుల విమర్శ

హైద్రాబాదు, మార్చి 12

హైద్రాబాదు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెటుపై జరుగుతున్న సాధారణ చర్చలో నేడు రెండవరోజు ప్రతిపక్షసభ్యుల కన్నా కాంగ్రెస్‌వారే ప్రభుత్వమును విమర్శించారు.

మాజీ మంత్రి దేవీసింగ్ చౌహాన్ మొదటి నుండేమరాట్వాడాప్రాంతం నిర్లక్ష్యంచేయబడుతున్నదని దీనిఅభివృద్ధికై ప్రభుత్వం ఎక్కువ ఖర్చు పెట్టుటలేదని అన్నారు- హైద్రాబాద్ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలపై సరిసమానంగా ఖర్చు చేయడం లేక సమదృష్టితో వీటిని చూడటం జరుగుట లేదు- మరాట్వాడా ప్రాంతానికి పూర్తిగా అన్యాయం జరుగుతున్నదనిఅభిప్రాయపడినారు- తెలంగాణాపై వ్యవసాయమునకు 93 శాతము వెచ్చించబడుతుండగామరాట్వాడాపై నాలుగు శాతముకన్నా ఎక్కువ లేదు అని వివరించారు-

మరట్వాడా ప్రాంతపు ఇంకొక కాంగ్రెస్ సభ్యుడు రామలింగస్వామి హాయిద్రాబాద్‌లోప్రజాప్రభుత్వం ఏర్పడబడి ఇంతకాలంనుండి పనిచేస్తున్నను మహారాష్ట్రాల పరిస్థితులు ఏమీ అభివృద్ధి కాలేదని అన్నారు- గడచిన నాలుగు సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతములోని 24పట్టణములకే ఎలక్ట్రిసిటీ ఇవ్వబడినదని అన్నారు- హాయిద్రాబాద్ రాష్ట్రపు రెండవ ప్రణాళికలో రు- 100 కోట్ల నుండి మరట్వాడాకు రు- 35 కోట్లయినా ప్రత్యేకింప బడాలని వివరించారు-

శేషరావు బాఘ్నూరే మరట్వాడా సభ్యుడు (కాంగ్రెస్)పై సభ్యులఅభిప్రాయాల బలపరచారు; మరట్వాడాకు న్యాయంకలుగాలని కోరాడు- దాదాపు 250 సంవత్సరాల నుండి కలసిఉన్న మనం విడిపోతుండటం విచారకరమని సూచించారు-

వి- బి- రాజు (కాంగ్రెస్) అభివృద్ధినమల చూచుటకు రాష్ట్రస్థాయిలో ప్లానింగ్ కమిషన్‌ల ఏర్పరచడం ఉచితమని అన్నారు- ఇలా పేర్కొన్నారు-

రెండవ పంచవర్ష ప్రణాళిక ఆర్థిక అసమానత్వాల నిర్మూలించుటకు ఉద్దేశింపబడినదనుట సత్యమే- ఇందుకై ప్రభుత్వంకలవారిపై ఎక్కువ పన్నుల వేయాలి- కొత్త పన్నుల డబ్బును సేకరించ ప్రయత్నించుట కంటే ఋణముల సేకరించడం సరియైనది-

రెండవ పంచవర్ష ప్రణాళికలో 57 శాతము పరిశ్రమలపై వ్యయపరచబడ గలదు. వ్యవసాయంపై 21శాతము మిగతాది సాంఘిక అసమానత్వాల నిర్మూలనకు ఉద్దేశింపబడింది. కేంద్రం అమలు పరచే స్కీములకు హైద్రాబాదుకు తగు ప్రాధాన్యాన్ని ఇవ్వవలసినదిగా రాష్ట్రప్రభుత్వం అభ్యర్థింపవలెను. సెక్రటేరియట్ శాఖల పునర్వ్యవస్థీకరించి ప్రభుత్వవ్యవహారాలు మరుకుగా సాగేలా చేయాలి. ఎగ్జిక్యూటివ్ అధికారాలు కేంద్రీకృతమినాలి. మరట్వాడా విషయమై హైద్రాబాదు ప్రభుత్వం ఏమిశ్రద్ధ కత్వాన్ని వహించలేదు- తొలి పంచవర్షప్రణాళికా కాలంలో తుంగభద్ర ప్రాజెక్టుపై రు. 19కోట్లు ఖర్చయినది-

వీరి తర్వాత ముఖ్దూమ్ మొహియొద్దీన్ పి-హెచ్- వెంకటరామారావు, పి- పుల్లారెడ్డిగారలు ప్రసంగించారు- ఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ బడ్జెటుపై జరిగిన సాధారణ చర్చకు రేపు సమాధానం ఇవ్వగలరు-

బ్యాంకింగ్ పరిశ్రమ

వివాద సత్వర పరిష్కారానికై విజ్ఞప్తి

కొత్తఢిల్లీ, మార్చి 12

ఎనమిది సంవత్సరాలనుండి కొనసాగుతున్న బ్యాంకింగ్ పరిశ్రమ వివాదాన్నిగూర్చి కోక్యంకలిగించుకొనవలసినదిగా వివిధ రాజకీయ పక్షాలు మరియు కార్మిక సంస్థలకు సంబంధించిన పద కొండు మంది సభ్యులు ప్రధానినెహ్రూకు ఒక విజ్ఞప్తిచేశారు.

ఈ విజ్ఞప్తిని చేసినవారిలో ఎమ్. ఎస్. గురుపాదస్వామి ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ వి. జి. దేశ్‌పాండే సర్దార్ హుకుంసింగ్ ఎస్. ఎస్. మోర్ డా॥ లంకాసుందరం కలరు.

వీరిచే ఇరువదివేలమంది ఉద్యోగులు ఈ వివాదంలో చిక్కుకొని ఉన్నారని తెలుపబడినది.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

ఈ నెల 14 వ తేదీన

హైద్రాబాద్, మార్చి 12

హైద్రాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు మార్చి 14 వ తేదీన ఢిల్లీకి వెళ్ళుతున్నారు.

తెలంగాణాకు ఏర్పరచబడబోవున్న ప్రాంతీయసమితి మరియు తెలంగాణా ప్రజలకు ఇవ్వదలుస్తున్న రక్షణలగూర్చి జరిగే చర్చలలో వీరు పాల్గొనగలరు.

విజయవంతంగా పరిశ్రమలనిర్వహణ

కల్నల్ ఉర్విక్ వివరణ

హైద్రాబాద్, మార్చి 12

శాస్త్రీయ పద్ధతుల ద్వారా రామేనేజిమెంట్ చేయుటలో నిపుణుడగు లెఫ్టినెంట్ కల్నల్ ఎల్. ఎఫ్. ఉర్విక్ హైద్రాబాద్ కు వచ్చారు. వీరు ఇక్కడ రేపుగూడా ఉండగలరు.

నేటి సాయంత్రం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ అధ్యక్షుడు సభ్యులు బైరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ బిల్డింగులో వీరి గౌరవార్థం విందుఇచ్చారు.

సింగరేణీ కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ టి.ఎమ్. జగిత్యాని అధ్యక్షతన జరిగిన సభలో మేనేజిమెంట్ నిర్వహణనుగూర్చి ఉర్విక్ ప్రసంగించారు. "తగుకృషి సాధనలేనిది ఒకవ్యక్తి జనరల్ లేక సర్జన్ ఏ విధంగా కాలేడో అదేవిధంగా తగు శిక్షణ లేనిది పరిశ్రమల నిర్వహణలో నిపుణుడుకాలేడు. యునైటెడ్ స్టేట్సులో బిసినెస్ మేనేజిమెంట్ ఫాకుల్టీలుకల 175 విశ్వవిద్యాలయాలు కలవు. వీనిలో పందవరకు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు కలవని అన్నారు.

ఇంకా కల్నల్ ఉర్విక్ రిక్రూట్‌మెంట్ పరిశ్రమ నిర్వాహకులు మరియు సబార్డి నేట్లమధ్యఉండు సంబంధాల వివరించారు. పనిని సమన్వయ పరచడాన్నిగూర్చి తెలిపారు. పరిశ్రమల నిర్వహణలో సమర్థుడుగా రాణించుటకు ధైర్యం ఆత్మశక్తి మనస్సును సమన్వయ పరచుకొనగలుగుట ఉండాలని పేర్కొన్నారు. భారతదేశంలో కార్మికులు మరియు మేనేజిమెంట్లమధ్య సంబంధాన్ని బాగుపరచుటకు ఏమిచేయాలని ఒకరు వేసినప్రశ్నకు కార్మికుల దృక్పథంలో మార్పు రావాలని ఉన్నదని అన్నారు- ఉర్విక్.

ఆహారధాన్యాల ధరల పెరుగుదల

ప్రభుత్వం అదుపులోనికి తేవాలని నగర కమ్యూనిస్టుపార్టీ

హయిద్రాబాదు, మార్చి 12

ఈనెల 14 వ తేదీవరకు సమావేశమవుతున్న హయిద్రాబాదునగర కమ్యూనిస్టుపార్టీ రెండవ మహాసభ ఆంధ్ర తెలంగాణాల లీనీకరణకై ఈ మధ్య ప్రధానినెహ్రూ చేసిన ప్రకటనను ఆహ్వానిస్తూ ఒక తీర్మానాన్ని చేసినది. ఇంతవరకు ప్రత్యేక తెలంగాణాకైవాదిస్తూవచ్చినవారు నెహ్రూ సలహాను పాటించి నూతనరాష్ట్రాభివృద్ధికై హృదయపూర్వకంగా కృషి చేయాలని తీర్మానంలో కోరబడినది.

నగర కమ్యూనిస్టుపార్టీ ద్విభాషా రాష్ట్రాల ప్రతిపాదననుఖండించినది. మహారాష్ట్రమునకు బొంబాయినగరమే రాజధానిగా ఉండాలని అభిప్రాయపడినది.

ఆహారధాన్యాలు ఇతర అవసర వస్తువులధరలు తమధ్య భాగా పెరిగినందువల్ల ఏర్పడినపరిస్థితి పరిశీలింపబడి ప్రభుత్వం వ్యవసాయదారుల నుండి నేరుగా ధాన్యాన్ని కొనాలని అవసరమైన వస్తువుల ప్రజలకు ప్రభుత్వం తన ఏజన్సీలద్వారా సరఫరాచేయాలని తక్కువ ఆదాయం గల వర్గాలవారికై చౌక ధాన్యపు డిపోల ఏర్పరచాలని ఈ కమిటీ సలహాఇచ్చినది.

మరొక తీర్మానంలో హయిద్రాబాదునగరంలో ఆర్. జి. డి. బస్సురేట్లు దేశపుఇతర పట్టణాలలో కన్నా హెచ్చని అందువల్ల వీటిని ప్రభుత్వం తగ్గించాలని అభ్యర్థించినది.

కరీంనగరు జిల్లాలో బోదకాలు వ్యాధి

అధికంగా కలదని అసెంబ్లీలో వివరణ

హైద్రాబాద్, మార్చి 12

రాష్ట్ర అసెంబ్లీలో నేడు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కరీంనగర్ జిల్లాలో బోదకాలు వ్యాధి అధికంగా ఉన్నదని వైద్య ఆరోగ్య శాఖల మంత్రి నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్ తెలిపారు. బోదకాలు వ్యాధి మెదక్, నిజామాబాదు, ఆదిలాబాద్, చాందేడ్ జిల్లాలలో గూడాకలదు. ఈవ్యాధి ఉన్నచోట హైడ్రోసిల్ వ్యాధి కూడా కాన్పిస్తున్నది.

భారత ప్రభుత్వపు మలేరియా ఇన్‌స్టిట్యూట్ వారు జాతీయ మలేరియా కంట్రోలు ప్రోగ్రామునను సరించి ఒక కంట్రోలు యూనిట్‌ను ఒక సర్వేయూనిట్‌ను హైద్రాబాదుకు అలాట్ చేశారు. ఇవి ఈఏప్రిల్ నుండి పనిచేయ ప్రారంభింపగలవు.

హైద్రాబాద్ రాష్ట్రంలో జొన్నల కొరత ఏమీలేదని వ్యవసాయశాఖా మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డిగారు తెలిపారు.

గృహ నిర్మాణ సలహా సంఘం

న్యూఢిల్లీ, మార్చి 12

ఇండియా ప్రభుత్వపు గృహ నిర్మాణ పథకాలక్రింద సాంప్రదాయకమైన నమూనాలకంటే కొంత భిన్నంగా ప్రతిరాష్ట్రంలో ప్రయోగాత్మకంగా కొన్ని కట్టడాలను నిర్మించాలని జాతీయ గృహ నిర్వహణ సలహాసంఘం తొలి సమావేశంలో తీర్మానింపబడింది- ఏటేటా గృహనిర్మాణంక్రింద అయ్యే నూటికి సుమారు 1 వంతు ఇట్టి కట్టడాల క్రింద వెచ్చించబడానికి అనుమతి యివ్వాలనీ, తక్కువ ఖర్చుతో కట్టడాలు నిర్మించడం ఎలాగో ఈప్రయోగాల వల్ల తెలియవచ్చునని, వారా తీర్మానంలో సూచించారు-

జాతీయ గృహ నిర్మాణ సంస్థ అజ్మాయిషీకింద ఢిల్లీలో ఒక గృహ నిర్మాణ కేంద్రాన్ని ప్రారంభించాలనే ప్రతిపాదనను సలహాసంఘం ఆమోదించింది. వివిధ రాష్ట్రాలలో ఇట్టికేంద్రాలను నెలకొల్పవచ్చునని, జాతీయ గృహనిర్మాణసంస్థ వారికి సాంకేతిక సలహా సహాయాలను అందజేయాలనీ సలహా సంఘం విజ్ఞప్తిచేసింది. వ్యవస్థాపన వ్యయాన్ని రాష్ట్రాలు కేంద్రప్రభుత్వమూ చెరి సగంగా భరించాలనీ, సలహా సంఘం కోరింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద జాతీయ గృహ నిర్మాణ వ్యవస్థనిర్వహించవలసిన పరిశోధనా కార్యక్రమాలను సలహా సంఘం ఆమోదించింది. కూలీలకుకట్టేసాధారణంగా ఉపయోగించే గృహనిర్మాణ వస్తుసామాగ్రితోనేపాదు పరితనంగాఇట్టి ఎలాకిట్టవచ్చుశోఅవిషయమైపరిశోధనలు సాగించడం చాలా అవసరమని వారు సిఫార్సుచేశారు-

బొంబాయి నగరానికై ఉద్యమం

మహారాష్ట్రి వామపక్ష కార్యకర్తల ప్రయత్నం

హయిద్రాబాదు, మార్చి 12

హయిద్రాబాదు అసెంబ్లీలోని పి. డి. ఎఫ్. పార్టీ ఉపనాయకుడు వి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షతన సమావేశమైన మహారాష్ట్రి వామపక్షముల కార్యకర్తల సమావేశం సంయుక్త మహారాష్ట్రంలో బొంబాయినగరాన్ని చేర్చించుటకై సత్యాగ్రహ ఉద్యమాన్ని నడుపుటకై మార్గాల పరిశీలించినది. పరిమితమైన సత్యాగ్రహాన్ని జరుపుటకు సభ్యులపేర్లుగూడా నోట్ చేయబడినవి. భాషా ప్రాతిపదికపైరాష్ట్రాల పునర్నిర్మాణంలో ఉత్పన్నమయే సమస్యలకు అంగీకార యోగ్యమైన పరిష్కారమార్గాల అన్వేషించుటకు అఖిలపక్ష మహాసభ ఒకటి జరుపబడాలని ఇట్టి సమస్యల పార్టీ దృక్పథంలో పరిష్కరింపరాదని కోరినది.

భాషారాష్ట్రాల ఆందోళనలో బొంబాయి మరియు తదితరచోట్ల జరిగిన కాల్పులగూర్చి ప్రభుత్వం ముందు రాకపోతే సంయుక్త మహారాష్ట్రసమితి మొదలుగాగల సంస్థలు విచారణసంఘాల ఏర్పరచాలని కోరినది. మహారాష్ట్రి ప్రజల బాంధవ్యాన్ని సాధించుటకు శాంతి పద్ధతులమీద ఉద్యమాన్ని నడపాలని ఎస్. ఎం జోషి కోరాడు.

ఇండియా ఫ్రెంచి ప్రభుత్వాల దృక్పథాలు

నెహ్రూతో తాము జరిపిన సంప్రదింపుల గూర్చి పీనో వివరణ

కొత్తఢిల్లీ, మార్చి 12

భారత ప్రధానినెహ్రూతో సంప్రదించిన తర్వాత ఫ్రెంచి విదేశాంగమంత్రి ఎమ్. పీనో తాము మరియు భారతప్రధాని పెక్కుసమస్యలపై ఏకాభిప్రాయాన్నికలిగిఉన్నటులవ్యక్తం చేశారు. అయినా ఏప్రత్యేక సమస్యమీద ఒక ఒప్పందానికి వచ్చుటకు తాముకృషిచేయలేదని అన్నారు.

ఫ్రెంచివిదేశాంగమంత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇలా తెలిపారు-

వచ్చేవసంత కాలంలో ఫ్రాన్సుకు రావలసినదిగా నేను భారతప్రధానిని ఆహ్వానించాను. ప్రధానినెహ్రూ గారు ఆహ్వానాన్ని సూత్రప్రాయంగాఅంగీకరించారు గూడా. మధ్యప్రాచ్యం ఉత్తర ఆఫ్రికా కాశ్మీర్ సమస్య, ఇండోచైనా, నియాయోధికరణ మున్నగు ప్రపంచ సమస్యలపై మా సంప్రదింపులు నడచినవి. కరాచీలో ఆగ్నేయ ఆసియా ఒప్పంద రాజ్యాల సమావేశంలో జరిగిన చర్చల వివరాలతెలిపాను. ఈసమావేశములందు కాశ్మీర్ సమస్య సంయుక్త రాజ్యసమితి ముందుఉన్నదని అందువల్ల దానిని ఆగ్నేయ ఆసియా రాజ్యాల కూటమి చర్చించుటకు అర్హమైనదికాదని భావించనైనది. ఈసమావేశములందు కాశ్మీర్ సమస్య చర్చింపబడరాదని అన్ని రాజ్యాలకన్నా ముందుగా ఫ్రాన్సు అక్షేపణను తెలిపినది.

"ప్రపంచంలో శాంతిని సుస్థిరం చేయుటకై నిరుద్యోగాన్ని దూరం చేయడం ప్రజలకుగల కోరికలనివారించడం ముఖ్యమైనది. నమీప భవిష్యత్తులో ప్రపంచయుద్ధం రాగలదని నేనుభావించుటలేదు-ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజం నిరోధానికి ఆర్థిక అభివృద్ధిని సాధించి పెట్టడం కన్నా వేరేగత్యంతరము లేదు. ఈరాజ్యాలలో కొన్ని అంశాలపై అభిప్రాయభేదాలుకలమాటనిజమే, అయినా ఇట్టి భేదాల ఫ్రాన్సుసమన్వయ పరచదలుస్తున్నది" అని తెలిపారు వీరు

ఉక్కు యంత్రాగారాలు

సాంకేతిక సిబ్బంది

కొత్తఢిల్లీ, మార్చి 12

ఇండియాలో నెలకొల్పవలసిన మూడుకొత్త ఉక్కు యంత్రాగారాలకు సాంకేతికసిబ్బందినిసమీకరించి తగుశిక్షను యిప్పించే నిమిత్తం కేంద్రసంస్థ ఒకటి నెలకొల్పబడుతున్నదనీ, ఈ సంస్థకు సలహాదారుగా ఒక విదేశీనిపుణుని నియమించడమువుతుందనీ, ఇనుము ఉక్కు శాఖ మంత్రి శ్రీ జి. జి. కృష్ణమాచారి లోక్‌సభలో శ్రీ ఇక్బాల్‌సింగ్ ప్రశ్నకు జవాబుగాచెప్పారు- రష్యా ప్రభుత్వానికిచెందిన ఇతరుల సీనియరు సాంకేతికోద్యోగులతో సహా ఒక సాంకేతికనిపుణుల సంఘం వివిధప్రాంతాలలోని శిక్షణ, సౌకర్యాలను పరిశీలించి, తగుసిఫార్సులు చేస్తుందనీ, సాంకేతికసిబ్బంది నమీకరణ ప్రారంభమైనదనీ, ఇంజనీరింగ్ పట్టభద్రులు వద్దనుండి 3వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయనీ వివరించారు వీరు.

పారిశ్రామిక ఎస్టేట్‌లు

ఏడింటి ఏర్పాటుకు మంజూరి

ఇందోర్, మార్చి 12

వికేంద్రీకరణ ప్రాతిపదికపై పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుటకు దేశంలో ఏడు పారిశ్రామిక ఎస్టేట్‌లను ఏర్పరచుటకు భారత ప్రభుత్వం అనుమతించినది.

ఢిల్లీ రాజ్‌కోట్‌లవద్ద ఇందుకుగాను అప్పుడే నిర్మాణపు పనులు చేపట్టబడినవి.

మధ్యభారత్ ఉపాధ్యాయులు

19 వ తేదీన నిరశనదీక్ష

ఇందోర్, మార్చి 12

తమ వేతనాలహెచ్చింపనందుకు ఉన్నవాటిలో తగ్గింపు చేసినందుకు ఆక్షేపణ సూచకంగా మధ్యభారత్‌లోని 12 వేల ఉపాధ్యాయులుఈనెల 19 వ తేదీన ఆక్షేపణదినముగాపరిగణించుచున్నారు. వీరు ఆరోజు నిరశన దీక్షను గూడా పూనగలరు-

తిరువాన్కూర్ కొచ్చిన్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం

త్రివేంద్రమ్, మార్చి 12

ఇక్కడ రాజీనామాఇచ్చిన కాంగ్రెస్ మంత్రి వర్గం స్థానే ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచే అవకాశాలు ఇప్పటివరకు ఏమీకానించడంలేదు. రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఇంకా ఏ పక్షమునకు తన సపోర్టును ఇవ్వ నిర్ణయించుకొనలేదు. కమ్యూనిస్టులు ఇంతకు క్రితం తాము కాంగ్రెసేతర మంత్రి వర్గాన్ని మంత్రి పదవులకు ఆసించకుండ బలపరచగలమని తెలిపి ఉండిరి. కాని ఇప్పుడు నిర్మాణాత్మకంగా ఏపార్టీకి తమ సహకారమును ఇచ్చుటకు సిద్ధమవుటలేదు.

పశ్చిమ జర్మనీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 12

ఇండియాకు లఘు కుటీర పరిశ్రమల అభివృద్ధి విషయంలో తోడ్పడగలదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ప్రతిపాదించిందనీ, కాబోయే ఉభయదేశాలు యింకా ఒడంబడిక ఏదీ కుదుర్చుకోలేదనీ ఉత్పత్తిశాఖ డిప్యూటీమంత్రి పరీక్షిత్‌చంద్ర లోక్ సభలో శ్రీ శివమూర్తిస్వామి అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

హెచ్. ఎమ్. సి. కబడ్డీ టోర్నమెంటు

హయిద్రాబాద్, మార్చి 12

హైద్రాబాద్ నుపిసిపల్ కార్పొరేషన్ కబడ్డీ టోర్నమెంట్‌లో నేడు సాయంత్రం సుజాతా క్లబ్ రోడ్ ట్రాన్స్ పోర్టు రిక్రియేషన్ క్లబ్‌ను ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించినది. స్కోరు 32 27 ఎక్సట్రీ ప్లే గ్రౌండ్‌లో జరిగిన ఈఆటను శ్రీయుగులుఅనంతరావు, మునవ్వర్ హుసేన్ గారలు పర్యవేక్షించారు.

ఆసుపత్రుల్లో రోగులకు సౌకర్యాలు

హైదరాబాదు, మార్చి 12

ఆసుపత్రులకు సంక్షేమ కార్యకర్తల అధ్యక్షురాలు బేగం మెహిదీ నవాజ్ జంగ్, రెండునగరాలలోనున్న ఆసుపత్రులలో రోగుల రోగ నివారణకు చేసిన సదుపాయములను సందర్శించారు. ఆమె పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ క్రింది విధంగా చెప్పారు.

కె.ఇ.ఎమ్. ఆసుపత్రిలో రెండు, ప్రసూతివార్డులు నిర్మించారనీ ఉస్మానియా ఆసుపత్రిలో ప్రసూతివార్డులు నిర్మించుటకు రు. 80,000 లు అయినదని దానితోపాటు కమిటీ మూలధనంలోనుంచి రూ. 1,25,000 లకు పైగా వెచ్చించి రోగులకు సౌకర్యములు సమకూర్చారనీ చెప్పారు.

ఉత్సాహము, నిజాయితీగల కార్యకర్తలయిన 60 మంది సభ్యుల నుంచి నెలకు రూ. 4-5-0 చొప్పున సభ్యత్వ రుసుము తీసికొనబడుతున్నదని చెప్పారు. రోగుల సౌకర్యములు చేకూర్చుటకు సరిపడని రూ. 276 సభ్యుల రుసుముల ద్వారా నెలకు వచ్చుచున్నదని చెప్పారు. టి.బి. ఆసుపత్రి; విక్టరీగ్ ఆసుపత్రి కలిపి రెండునగరములలోనున్న అన్ని ఆసుపత్రులకు కమిటీవారు చందా లిచ్చారని చెప్పారు. ఈ కమిటీ వారు పూనా ఆసుపత్రిలో పొంసు పరుపబడిన కల్పిత అంగములను, ముఖ్యంగా అవసరమైన నలుగురైదుగురు రోగులకు వారిఖర్చులను భరించుటకు కమిటీవారు కొంత ధనమును ఇచ్చారు. కొంతమంది రోగులకు బట్టలు, ప్రయాణఖర్చులు ఇచ్చారు. క్రిందటినెల నలుగురు రోగులకు కల్పిత, అంగములను ఇచ్చుటకు కమిటీవారు అంగీకరించిరి. పూనా ఆసుపత్రిలో మూడు, నాలుగు మానములు ఒక్కక్కరోగి ఉన్నట్లయితే వారికి రూ. 650 ఖర్చునునని అంచనా వేయబడినదని ఆవిడ చెప్పారు.

ఈ కమిటీవారు సంవత్సరమునకు ఒకసారి "ఆసుపత్రి మాసం" అని ఏర్పాటుచేసి దానిలో నాట్యము నాటకములు, ముషైరా మొదలయిన సాంస్కృతిక కార్యక్రమములను ఏర్పాటుచేసి దయార్ద్ర హృదయులైన ప్రజలనుంచి చందాలు వసూలు చేయాలని కమిటీ నిర్ణయించారని చెప్పారు. ఈ నెలలో పోలీసు ఆసుపత్రిలో ఉద్యాన వనోత్సవము, ఒక నాటకము ఏర్పాటుచేయబడినది. దానికి వచ్చినధనమును కమిటీవారికి ఇచ్చివేసిరని ఆమెచెప్పారు. మూసాబావియా బాలికలస్కూలులో మార్చి 17,18 తేదీలలో సాంస్కృతిక ప్రదర్శనములు ఏర్పాటుచేయబడినవి. నిజామ్ కళాశాలలోకూడ "ముషైరా" మార్చి 24 తేదీన ఏర్పాటు చేయబడినది. ఇందులో పాల్గొనుటకు భారతదేశములో పేరెన్నికగన్న కవులందరు ఆహ్వానింపబడుతున్నారు. పండిత గోపీనాథ్ అమాన్ "ముషైరా"కు అధ్యక్షత వహించుతారు. జగన్నాథ్ ఆజాద్; ఖైసర్ జైదీ; బొంబాయి నుంచి ఖాసీఅజ్మీ, అలీసర్దార్ జఫ్రీ మొదలగువారు సభకు హాజరవుటకు ఒప్పుకొన్నారు. నమ్మేళనమునకు ప్రవేశరుసుము రూ. 5 రూ. 1 కమిటీ ఈ ఆసుపత్రి నెలలో రూ. 50,000 లు వసూలు చేయవలెనని నిశ్చయించినది. అందుచే ప్రజలందరు ఈ కమిటీకి చేదోడు వాదోడుగా సహకరించుడని బేగం మెహిదీ నవాజ్ జంగ్ కోరారు.

రెండో ప్రణాళికలో కార్మిక సంక్షేమం

హైదరాబాద్, మార్చి 12

రెండవ పంచవర్ష ప్రణాళికలో సాంఘిక సంక్షేమకేంద్రములు కార్మికులకు విద్యా తరగతులు మొదలు పెట్టుట, గ్రంథాలయాల నిర్మాణం కగినంత యంత్ర సామగ్రివృద్ధిచేయుటకు శిక్షణ అధికారులను నియమించడము మొదలయిన కార్యక్రమాలు, స్కీములు కార్మిక కమీషనర్లచే సూచింపబడినవి. ఈ పనులను నిర్వర్తించుటకు 25 లక్షల రూపాయలు అంచనా వేయబడినది. 1956-57 లో కార్యక్రమాలకు 2 48 లక్ష రూపాయలు ఖర్చుపెడతారు.

(ఎ-ఎన్-ఎస్-)

మున్నిధనం॥ పాల్గుణ శు॥ పాడ్యమి
రా. 7-15 ఉ॥ భా. తె. 4-17
మ. న. 1-33 మొ; 3-11 వరకు.
దినం. 29-38
సూ. ఉ. 6-11 సూ. అ. 6-8

భావనలోని బలము

భావనలో ఎంతైనా శక్తి వున్నది. జీవితమే భావనామయం. జామాత ఇరువది యేండ్ల చిన్నవాడు. వినను వాని పాదములను మామ కడుగును. ఇదేమి వింత? కన్యాదానమెంత పవిత్రమైనది? వరుడు పరమేశ్వర స్వరూపుడనియే భావన. ఈ భావనను మరికొంత పెంచుకొనుచు ముందుకు పొమ్ము.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1956 మార్చి 13
మంగళవారము

తిరుకొచ్చిన మంత్రివర్గ రాజీనామా

గత సంవత్సరం ఫిబ్రవరి 14 వ తేదీన ప్రజా సోషలిస్టు పార్టీ ప్రభుత్వంస్థానే అధికారాన్ని స్వీకరించిన తిరువాన్కూరు-కొచ్చిన్ కాంగ్రెసు ప్రభుత్వం మొన్న రాజీనామా సమర్పించినది. స్పీకరు పోను 117 మంది సభ్యులుగల శాసన సభలో, కాంగ్రెసు పార్టీ బలం ఆర్గురుసభ్యులు తొలగిపోయిన కారణాన 60 నుండి 54 వరకు తగ్గిపోయినందున మంత్రివర్గం రాజీనామా యివ్వవలసిన పరిస్థితి యేర్పడింది. అతిస్వల్పమైన మెజారిటీలోనున్న కాంగ్రెసు ప్రభుత్వం యేర్పడిన నాటి నుండియు విచిత్రమైన పరిస్థితి యందే వుండెను. దానిపై ఆర్గురు సభ్యులు పార్టీకి ఎదురు తిరిగి క్రమశిక్షణను పాటించక ప్రవర్తించుట వలన ప్రభుత్వం పతనాన్ని యెదుర్కొనవలసి వచ్చింది.

ఈ ఆర్గురు సభ్యులు కొంత కాలం నుండి యిదేవిధంగా ప్రవర్తిస్తూ మంత్రివర్గ రాజీనామాను కోరుచుండిరి. దాన్ని సాధించజాలక వారు పార్టీకి రాజీనామా సమర్పించి విషమ పరిస్థితి నేర్పాటుచేసిరి. మంత్రివర్గంపై వారికెంతటి బలమైన ఆక్షేపణలున్నను వారు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రవర్తించలేదని చెప్పవలసి వస్తుంది. కేంద్ర పార్లమెంటరీ బోర్డు మధ్యవర్తిత్వాన్ని కోరక యేకపక్ష నిర్ణయాన్ని గైకొనుట, పార్టీ వ్యవహారాలను పత్రికలలో చర్చించుట మున్నగు విషయాలను యే పార్టీ కూడ సహించదు. కొద్ది మంది ఒత్తిడికి లొంగక మంత్రివర్గం నరిగా ప్రవర్తించినది. ఇట్టి అనుచరుల సహాయంతో ప్రభుత్వము చేయుటకన్న ప్రతిపక్షముగా వుండుటవల్ల కాంగ్రెస్ ప్రతిష్ఠ అధికం కాగలదు.

కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా యిచ్చుటతో అన్ని స్టేట్లతోపాటు 1951 లో యెన్నికలు జరిగిన తరువాత రెండవపర్యాయము ఎన్నికలు జర్పించవలసినపరిస్థితి యేర్పడుచున్నది. శాసన సభను రద్దుపరచక ప్రత్యామ్నాయ మంత్రివర్గ స్థాపనకు అవకాశమివ్వవలసిందని కమ్యూనిస్టు పార్టీ మున్నగు ప్రతిపక్షాలు రాజప్రముఖును ప్రార్థించినవి. తానట్టి సలహా యివ్వబోనని ముఖ్యమంత్రి శ్రీ గోవింద మీనన్ స్పష్టపరచియున్నారు. అయినా వేరే మంత్రివర్గ నిర్మాణం జరిగే అవకాశాలు చాల అల్పముగా నున్నవని చెప్పవలెను. రెండు సంవత్సరాల క్రితంవలె కాంగ్రెసు పార్టీ మైనారిటీలోనున్న ప్రజా సోషలిస్టుపార్టీ మంత్రివర్గాన్ని బలపరచే అవకాశంలేదు. అప్పటి అనుభవాలు యెవ్వరినీ సంతృప్తి పరచలేదు. కమ్యూనిస్టు మరియు రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీలు ప్రజా సోషలిస్టు పార్టీని బలపరచుటకు తమ సంసిద్ధతను వెలువరించినవి. ప్రస్తుతం ఢిల్లీలో సమావేశమైయున్న ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం యిట్టి పొత్తును ఆమోదించకపోవచ్చును. అట్లు జరిగినా మంత్రివర్గ స్థాపన కవసరమైన బలం యేర్పడదు. కాంగ్రెసు మంత్రివర్గ రాజీనామా కు కారకులైన ఆర్గురు సభ్యులు కమ్యూనిస్టులతోడి పొత్తుకు తమ వైముఖ్యాన్ని వెల్లడించినారు. అప్పుడు మిగతా పార్టీలన్ని కలసినా వాటి బలం 57 మాత్రమే కాగలదు. ఇట్టి పరిస్థితిలో అధ్యక్షపరిపాలన యేర్పడుట తప్పదని తోస్తున్నది. తిరిగి యెన్నికలలోనైనా కాంగ్రెసుకు అవసరమైన మెజారిటీ యేర్పడకపోతే కేరళ స్టేటు అభివృద్ధి చాలవరకు కుంటుపడిపోగలదు.

కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఆలోచిస్తున్నట్లు కేరళ కర్నాటక మేర్పడినచో సిరమైన ప్రభుత్వస్థాపనకు లోటుండదు.

నేతాజీ మరణించినట్లే

ప్రభుత్వ విశ్వాసంపై ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12

నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని నెహ్రూ వ్రాతపూర్వకమైన జవాబునిస్తూ గతకొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం సేకరించిన సమాచారమంతా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మరణించినట్లే భావింపదగుతున్నాయన్నారు. అందువల్ల వైనాలోని సికియాంగ్‌లో నేతాజీ బ్రతికి ఉన్నాడన్న అభిప్రాయమే ప్రభుత్వానికి లేదని నెహ్రూ స్పష్టపరిచారు.

అయినా నేతాజీ మరణ పరిస్థితులనుగూర్చి పరిశీలించడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందనీ అది త్వరలో ఇ పాన్ వెళ్ళుతుందనికూడా ఆయన చెల్లడించారు. (యు-పి-ఐ)

సికింద్రాబాద్ కార్పొరేషన్ విరాళాలు

సికింద్రాబాద్, మార్చి 12

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విద్యా, సాంస్కృతిక, సాంఘిక వ్యవస్థలకు విరాళాలు ఇవ్వదలచింది. ఇందుకుగాను విరాళాలు పొందదలచిన సంస్థలు వాటి గత సంవత్సరపు లెక్కలవివరాలతో పాటు దరఖాస్తులను 20వ తేదీలోగా కార్పొరేషన్ కమీషనర్‌కు అందజేయాలి.

మాజీ మంత్రి శ్రీ బియానీ ఓటమి

అకోలా నియోజకవర్గం ఉపఎన్నిక ఫలితాలు

అకోలా, మార్చి 12

అకోలా నియోజకవర్గము నుండి మధ్య ప్రదేశ్ విధాన సభకుఉపఎన్నికలోపోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీబ్రిజ్ లాల్ బియానీ (మాజీమంత్రి) ఓడిపోయారు.

శ్రీబియానీ ఎన్నిక న్యాయబద్ధంగాలేదని ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు నిచ్చినందున శ్రీ బియానీ తనమంత్రి పదవికి రాజీనామానిచ్చి ఉపఎన్నికకు నిలబడ్డారు. ఆయనతో పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి శ్రీభావు రావుదేశముఖ్ 164 ఓట్ల మెజార్టీతో గెలిచాడు.

శ్రీ బ్రిజ్‌లాల్ బియానీ ఫిబ్రవరి 15 న తనమంత్రి పదవికి రాజీనామానిచ్చిఉన్నాడు.

ఓట్ల వివరాలు ఇవి:

శ్రీభావూరావు దేశముఖ్ (స్వ) 19953 ఓట్లు. శ్రీ బ్రిజ్‌లాల్ బియానీ (కాం) 18989 ఓట్లు. శ్రీ జె. ఎస్. కొతాల్కర్ (పి.ఎస్.పి) 935 ఓట్లు. రెండు ఓట్లుచెల్లలేదు.

ఈ నియోజక వర్గం ఉపఎన్నిక ఫలితాలపై ప్రతివారూ చాలా ఆతురత కనబరుస్తూవచ్చారు. కాంగ్రెస్ నాయకులు కూడా శ్రీబియానీని గెలిపించడంకోసం చాలా శ్రమించారు. (యు- పి- ఐ-)

కమ్యూనిటీ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్

సాధించిన ప్రగతి

కలకత్తా, మార్చి 12

కమ్యూనిటీ ప్రాజెక్టులఅడ్మినిస్ట్రేషన్ విభాగం క్రమంగా తనకార్యక్రమాన్ని విస్తృతపరుస్తున్నది. 1952 అక్టోబరునుండి 1955 సెప్టెంబరు వరకు కమ్యూనిటీప్రాజెక్టులో ప్రజలు స్వయంగా ముందుకువచ్చి చేసిన కృషివిలువ 19 కోట్లు అనీ ప్రభుత్వము చేసిన ఖర్చు 31 కోట్లు అని తెలుస్తున్నది.

ఇటీవలి లెక్కల ప్రకారము కమ్యూనిటీ ప్రాజెక్టుల అడ్మినిస్ట్రేషన్ 1956 ఫిబ్రవరి 29 వరకు 1140 కమ్యూనిటీ ప్రాజెక్టులను జాతీయ విస్తరణ సర్వీసుబ్లాకులను దేశమంతటా మంజూరుచేసింది. ఇవి 81.1 మిలియన్ జనాభాగల 124957 గ్రామాల అభివృద్ధికి ఉపయుక్తమాయాయి.

సంస్కృత కమీషన్

ఏర్పాటుపై కేంద్రం ఆలోచిస్తున్నదట

న్యూఢిల్లీ, మార్చి 12

సంస్కృత కమిషన్ నియామకం విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యాశాఖా మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ మన్‌మోహనదాస్ తెలియబరిచారు.

యూనివర్సిటీ వ్యవస్థలు కాని వాటిల్లో సంస్కృత భాషాభ్యసనానికిగల అవకాశాలను గూర్చి యీ కమీషన్ చర్చిస్తుంది. ఈసంస్థలను అభివృద్ధిచేసేందుకు సూచనలు కూడా యీ కమీషన్ చేయవచ్చు. (యు. పి. ఐ)

భాషవారీగా ప్రభుత్వోద్యోగుల విభజన

హైదరాబాదు, మార్చి 12

ఎస్.ఆర్.సి. రిపోర్టు విషయములో వచ్చు సమస్యలను ప్రభుత్వము పరిష్కరించుటకు జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ శాఖలో ఒక కేంద్రీకృత సంస్థను ఏర్పాటుచేసెదరు.

భాషా విభజనగా ప్రభుత్వోద్యోగుల విషయములు, ఇతర విషయములు సేకరించబడుతున్నాయి.

1956-57 లో ముఖ్యముగా రాష్ట్రపునర్ వ్యవస్థీకరణ విషయములకు సంబంధించిన కార్యకలాపాలు ఈశాఖలో పరిశీలింపబడుతాయి. ఎస్.ఆర్.సి. రిపోర్టు విషయంలో కూడ పరిశీలనలు జరుగుతాయి. (ఎ.ఎస్.ఎస్.)

కొత్త రాష్ట్రానికి విశాలాంధ్ర పేరు

శ్రీ జూలూరి వీరేశలింగం గుప్త సమర్థన

సికింద్రాబాద్, మార్చి 12

హైద్రాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు శ్రీ జూలూరి వీరేశలింగంగుప్త గారిలా ఒక ప్రకటన చేస్తున్నారు.

నిజాం రాజ్యంలో ప్రధాని పండిత నెహ్రూ చేసిన ప్రకటనతో విశాలాంధ్ర విషయములో చెలరేగిన తుఫాను అంతమొంది విశాలాంధ్ర ఏర్పడుచున్నందులకు నేను హృదయపూర్వకంగాహర్షిస్తున్నాను. ఇందుకు కేంద్ర నాయకుల అభిప్రాయములతో సహన అంగీకారము చూపిన తెలంగాణా ప్రజలకు ముఖ్యంగా రెవిన్యూమంత్రి కొండా వెంకట రంగారెడ్డిగారికి వారి మిత్రులకు నాహృదయపూర్వకాభివందనములు

చిరకాల వాంఛితమైన తెలుగు ప్రజల సమైక్యత 200 సంవత్సరాల అనంతరం జరుగుచున్నది. యికనైనా గతాన్ని మరచి తెలుగుప్రజలు సమైక్యతతో సహనభావముతో రాష్ట్రాభివృద్ధికై కృషి చేయగలరని ఆశిస్తున్నాను.

నూతన రాష్ట్రంపేరు విషయంలో అభిప్రాయభేదాలున్నట్లు కనబడుచున్నది. ఏది ఎట్లున్నా తెలుగు రాష్ట్రమునకు ఒక వ్యక్తిపేరు పెట్టుట అందులో హైదరాబాదుపేరువ్యక్తికి సంబంధించినది. ఉండుట ఏమంత సమంజసముగా ఉండదు. అలా జరిగితే జాతీయతగల తెలుగు వారిని కించపరిచినట్లుండును. కాబట్టి రాద్ధాంతాలు సిద్ధాంతాలుమానివిశాలాంధ్ర నామకరణము ఉండుట సమంజసమని ఇందుకు యావదాంధ్రులు హర్షించగలరని నమ్ముచున్నాను.

సర్పగంధి

న్యూఢిల్లీ, మార్చి 12

సర్పగంధి వేళ్ళనుంచి తీయబడే ఒక ఔషధం రక్తపుపోటు, మానసిక వ్యాధుల చికిత్సలో ఉపయోగించబడుతుంది. దీని సద్వినియోగం విషయమై కొన్ని ఏళ్ళుగా డెహ్రాడూన్‌లోని అటవీ పరిశోధనాలయంలో ప్రయోగాలు జరుగుతున్నాయి. రెండేళ్ళపాటు పెంచిన సర్పగంధి తోటలనుంచి ఎకరానికి సుమారు 2 వేల పౌన్లవేళ్ళను 3 ఏళ్ళపాటు పెంచిన తోటలనుంచి 3 వేల పౌన్లవేళ్లను సంపాదించవచ్చునని అంచనా వేయబడింది. ఆకులు, కొమ్మలు మొదలైనవి కూడా ఔషధం ఉత్పత్తిలో ఉపయోగపడతాయా అనే విషయం పరిగణించవలసివుంది. సర్పగంధి గురించి అటవీ పరిశోధనాసంస్థవారు ఇండియన్ ఫారెస్టర్‌లో ఒక వ్యాసాన్ని విడిగా ఒక కరపత్రాన్ని ప్రచురించారు.

స్పెషల్ ఓవర్సీర్స్ ఫైనల్ పరీక్ష తేదీ

హైదరాబాదు, మార్చి 11

1956 మార్చి 27వ తేదీన జరగవలసిన స్పెషల్ ఓవర్సీర్స్ ఫైనల్ పరీక్ష 1956 ఏప్రిల్ 24 వ తేదీన జరుగగలదు.

పరీక్ష రుసుము 1956 మార్చి 31వ తేదీవరకు చేరవలెను ఆ తేదీ అనంతరం రోజుకు 8 అణాలచొప్పున లేటు ఫీజు చెల్లించవలసివుంటుంది.

హైదరాబాదు పి-డబ్ల్యు-డి సబ్ ఓవర్సీర్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన మెట్రిక్యులేట్లు. ఓవర్సీర్ మొదటి సంవత్సరం పరీక్ష ఇవ్వకుండానే నేరుగా ఓవర్సీర్ ఫైనల్ పరీక్ష ఇవ్వడానికి అనుమతింపబడగలరు.

ఆచార్యభావేతో ఆంధ్ర మంత్రివర్గం చర్చలు

కర్నూలు, మార్చి 12

ఆంధ్ర మంత్రివర్గం యీఉదయం ఆచార్య వినోబాభావేతో 45 నిముషాలపాటు చర్చలు జరిపింది. ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశపెట్టదలిచిన భూ సంస్కరణలను గూర్చి చర్చింపబడినట్లు అనుకుంటున్నారు.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

18 వేల కార్మికులు లాభం పొందుతున్న వైనం

హైద్రాబాదు, మార్చి 12

1955 ఏప్రిల్ 24 వ తారీఖున కేంద్ర కార్మిక శాఖామాత్యులచే ప్రారంభోత్సవం చేయబడినఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం 1955 మే 1 వ తేదీనుంచి అమలులోనికి రాగా హైద్రాబాదు, సికింద్రాబాదు నగరములలోనున్న వీరి వేల ఫ్యాక్టరీ కార్మికులు (3 వేలమంది ఆడువారితో కలిపి) ఈక్రింద నుదాహరింపబడిన లాభములు పొందుచున్నారు.

ఉచిత వైద్యము ఇబ్బందిపడినప్పుడు భీమా కార్మికులకు దఫాలవారీగా జీతము లీయడము, కడుపుతోనున్నప్పుడు భీమా కార్మిక స్త్రీలకు దఫదఫాలుగా జీతములీయడం, ఉద్యోగరీత్యా గాయపడిన భీమా కార్మికులకు దఫదఫాలుగా జీతములీయడము, ఉద్యోగరీత్యా వికలాంగులయిదని పోయిన భీమా కార్మికుల కుటుంబాలకు దఫదఫాలుగా జీతములీయడము మొదలగు సౌకర్యములను పొందుచున్నారు.

ప్రస్తుతములో భీమా ఆస్పత్రులు కవాడిగుడాలోను, సనత్‌నగరంలోను ఘోషోమహాలులోను కలవు. రెండు నగరములలోను ఇతరప్రాంతములలో నివసించుభీమా కార్మికులకు ప్రత్యేకముగా ప్రభుత్వపు ఆస్పత్రిలోచికిత్స చేయబడుచున్నది. (ఎ-ఎన్-ఎస్)

కొత్తగూడెం కాలరీ

కొత్తగూడెం, మార్చి 12

కొత్తగూడెం కాలరీ సహకార సంఘ పాలక సంఘ సభ్యులఎన్నికలు ఈనెలాఖరులో జరుగవచ్చును. వచ్చే ఎన్నికలకోసము పూర్వపు పాలక సంఘ సభ్యులు సభలు జరుపుతున్నట్లు తెలియుచున్నది.

సింగరేణి కాలరీ పాలక వర్గానికి రూ. 67,270-6-2 లు రావలసియున్నదని పూర్వపు పాలక సంఘం వారు ప్రస్తుత పాలక వర్గంవారికి లెక్కలు అప్పగించారు. సొసయిటిలోను, గనులలోను పనిచేయున్న వారికి ధనరూపకంగాను, వస్తురూపకంగాను అడ్వాన్సులు పూర్వపు పాలకవర్గంవారిచ్చారని తెలియుచున్నది. ప్రస్తుత పాలకవర్గం ఛార్జి తీసికొనేటప్పటికి బాంకులో నిల్వ ఏమియు లేదు.

చాలా కాలపు బకాయిసొమ్ము నుండి రూ. 21,447, 8-6 లు సింగరేణి కాలరీ పాలకవర్గానికి ప్రస్తుత పాలకవర్గం ఇచ్చివేసినది. ప్రస్తుత పాలక వర్గం సమాధేశము యినెలకు రు. 3000 లు కాలరీ పాలకవర్గంనకు ఇచ్చుటకు నిశ్చయించిరి. ఇలాఇస్తూ రెండవవైపు వ్యాపారములో లాభమును పొందుచున్నారు.

ఈసంవత్సరము అఖిల భారత ప్రదర్శనములో సొసయిటీ అమ్ముకాలు ద్వారా 4 వేల రూపాయల దాకా వచ్చినదని పూర్వపు పాలక వర్గమువారి కాలములో 8 వందలు 7 వందలు వసూలయినాయనిపేర్కొనబడినది. సమర్థవంతమైన ప్రస్తుత పరిపాలనా విధానముద్వారా కాస్తగానే అభివృద్ధి చేసిరని తదుపర్యనే వచ్చి పరీక్షించిన ఖమ్మంసహకార సంఘఅసిస్టెంటు రిజిస్ట్రారు చెప్పారు. (ఎ.ఎన్.ఎస్.)

'విశాలాంధ్ర పితామహా' బిరుద ప్రదానం

హైద్రాబాద్, మార్చి 12

డా॥ పి శి పాటి వెంకటరమణయ్యగారి గృహమునందు 9వ తేదీ సాయింత్రం శ్రీ మాదిరెడ్డి హనుమంతరావునాయుడుగారి అధ్యక్షతన విశాలాంధ్రవాది సభ్యుల సమావేశము జరిగినది. శ్రీ గంటి లక్ష్మీనారాయణగారి నిరంతర కృషికి స్వార్థత్యాగ నిరతికిమెచ్చి వారికి 'విశాలాంధ్ర పితామహా' అను బిరుదము నొసంగి సన్మానించిరి.

శ్రీ లక్ష్మీనారాయణగారుఉచిత రీతిని సమాధానమిచ్చుచు తమ ప్రచార సందర్భములలో తామెదుర్కొనవలసి వచ్చిన కష్టనిష్ఠురముల వివరముగ తెలిపి, తముకిట్టి బిరుదమునిచ్చి గౌరవించినందులకు సభ్యులకు కృతజ్ఞతను వెల్లడించిరి.

హైదరాబాదు స్టాకు ఎక్స్ఛేంజి లిమిటెడ్ బోర్డు డైరెక్టర్‌గా శ్రీ చోటేలాల్ చతుర్భుజ్ హైదరాబాదువాణిజ్యపరిశ్రమల ఛాంబర్ చే నామినేట్ చేయబడ్డారు.

విద్యార్థులకు ఆచార్యభావే హితవు

కర్నూలు, మార్చి 12

విద్యా విధానంపై అన్ని కంట్రోళ్ళు తొలగింపబడాలనీ, ప్రభుత్వ కంట్రోలు కూడా కూడదనీ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించడం అలవరచుకోవాలనీ ఆచార్య వినోబా భావే ఇక్కడ 20 వేలమంది హాజరైన ఒక పార్థనానంతర సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

విద్యార్థులు నాలుగు ప్రధాన విషయాలను గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. అవి:

(1) స్వతంత్రంగా ఆలోచించడం (2) క్రమశిక్షణ (3) సేవాతత్పరత (4) ప్రపంచ పౌరులమన్న మనస్తత్వాన్ని అలవరచుకోడం.

ఇటీవల పాట్నా తదితర ప్రాంతాల్లో జరిగిన విద్యార్థుల కల్లోలాలను ఆచార్యభావే నిరసించారు. విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడానికి నేటి విద్యా విధానమే కారణమని ఆయన తెలిపారు. విరాజకీయాందోళనములోను విద్యార్థులు పాల్గొనరాదనీవారు స్వతంత్ర దృక్పథాన్ని ఏర్పరచుకోవాలనీ శ్రీ వినోబాభావే కోరారు.

కర్నూలుకు చేరుకోగానే ఆచార్యభావేకు 116 భూదాన పత్రాలు సమర్పింపబడ్డాయి నిద్వేల తాలూకాలోని కదరీ పురమన్న గ్రామం కూడా దానమివ్వబడింది. ఆచార్యభావేను ప్రజలు ఊరేగిస్తూ తీసుకొని వెళ్ళారు. (యు-పి-ఐ)

త్వరలో పాక్ నిరసన

సీటో రాజ్యాలకు ఇండియా ఆక్షేపణకై

ఢాకా, మార్చి 12

కాశ్మీర్ సమస్యను సీటో రాజ్యాలు చర్చించినందుకు నిరసన తెలుపుతూ భారత ప్రభుత్వం సీటో రాజ్యాలకు ఆక్షేపణ తెలిపిన విషయాన్ని ప్రస్తావించి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి హమీదుల్ హక్ చౌధరీ భారతదేశపు ఆక్షేపణకు తీవ్రమైన భాషలో పాకిస్థాన్ నిరసన తంపకలదని తెలిపాడు.

ఇక్కడ తేజ్‌గావ్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ యీ సమస్యలో ఏదైన నిర్ణయం చేయగలవారు కాశ్మీరీయులు మాత్రమేనని ఆతడన్నాడు.

హీరే ముందు ప్రదర్శనలు

షోలాపూర్ స్టేషన్‌లో

షోలాపూర్, మార్చి 12

దాదాపు 300 మంది బొంబాయి రెవెన్యూ మంత్రి శ్రీ బి. ఎస్. హీరే కువ్యతిరేకంగా నల్లజండాల ప్రదర్శనం గత రాత్రి జరిపారు.

పుణెనుండి బొంబాయికి వెళుతూ రైలుకోసం షోలాపూర్ స్టేషన్‌కువచ్చిన శ్రీ హీరే ముందు నల్లజండాల ప్రదర్శనజరిపే నిమిత్తం తాలూకాలనుండి యీ జనం మాజీ ఎం. ఎల్. ఏ-బి బి. ఆర్. పాటిల్, జి. డి. సాసేల నాయకత్వాన వచ్చారు-

ఈ ప్రదర్శనలను నిరోధించే నిమిత్తం ప్లాట్ ఫారం టిక్కెట్లను కొనుక్కున్నవారిని కూడా పోలీసులు స్టేషన్ ప్లాటుఫారంమీదకు చేరనివ్వలేదు కొద్దిమంది మాత్రం ప్లాటుఫారంమీదకు తోసుకొనిపోయి బొంబాయి కాల్పులలో న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ నినాదాలు చేశారు. (యు. పి. ఐ)

1955 లో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 12

భారతదేశం 1955 లో 3 కోట్ల 82 లక్షల 20 వేల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 1954 లో ఉత్పత్తి అయిన బొగ్గు 3 కోట్ల 68 లక్షల 80 వేల టన్నులు.

1954 లో భారతదేశంలోని బొగ్గు గనులలో 340,615 మంది 1955 లో 3,32,320 మంది కార్మికులు పనిచేశారు. బొగ్గుగని కార్మికుల వారానికి సగటు ఆదాయం 1954 లోరు. 12-2-0 అయితే, 1955 లో రు- 12-5-0 అయింది. యంత్రపరికరాల వుపయోగం ఎక్కువైంది-

లేఖావళి

వర్గ విభేదమేల?

ఆర్యా!

6-3-56 తేది తమపత్రికయందు ప్రదేశ్ సోషల్ ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ విచ్ఛిత్తియను ఒకప్రకటన చూచియున్నాను.

సదరు ప్రకటనయందు శ్రామికులకు ఎట్టి సహాయసహకారములు గవర్నమెంటువారు చేయకూడదని సదరు వర్కింగ్ కమిటీవారు తీర్మానించి గౌర్నమెంటుకు విన్నవించుకుంటూ మినిసీరియలను విమర్శించుకూడా తీర్మానించబడినట్లు ప్రకటనద్వారా విశదమగుచున్నది.

ప్రతిపక్షానికి మనదేశాభ్యుదయంలో కూడా స్వాతంత్ర్యము మతస్వాతంత్ర్యము కలిగించబడియున్నది. ఒక మతమును తెలిపేయుమని ఎచ్చటను వ్రాయబడలేదు.

మన జాతీయ ప్రముఖ నాయకులు పెద్దలు మతము మారినంత మాత్రముననే మానవుని దారిద్ర్యము మారిపోదని అనేకమారులు సెలవిచ్చియున్న సంగతి పై ప్రముఖులు మరచియుందురు.

దారిద్ర్య సేవయే పరమావధిగా ఎంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వము క్రైస్తవులను, హిందువులను, హరిజనులను ఒకేతీరుగా ఆదరించి నేటి వరకు కాపాడుచున్నది. ముందు కూడ కాపాడగలదు.

స్వార్థ అపేక్ష అధికార వ్యామోహముతో కొందరు బయలుదేరి వర్గ పోరాటములు కల్పించి తద్వారా లాభములు పొందవలయునని చూస్తున్నారు నజాయితీ లేక నీతిని విడిచి ప్రవర్తించు వ్యక్తులకు కాలము బుద్ధి చెప్పగలదని ఆశిస్తుయున్నాను.

ఇట్లు,
ఇల్లెందు బి. తోమజ్
8-3-56

బాలికాపాఠశాల అవసరం

ఆర్యా!

సుల్తానాబాద్‌లో సుమారు రెండువందత్సరాలక్రితం, ఒక బాలికా ప్రాథమిక పాఠశాల వుండెను. కాని వి కారణాలవల్ల, యిరవయిసుండి పాఠశాలను రద్దుచేసినో, యిదటి ప్రజలకు అగమ్యగోచరంగా యున్నది.

సుల్తానాబాద తాలూకా కేంద్రము ఇటువంటి ప్రధానస్థలములో ఒక బాలికా పాఠశాలలేక పోవడము చాలశోచనీయము. ప్రభుత్వము కోట్లాది ధనమును విద్యావ్యాప్తికై వెచ్చించే, ఈ రోజులలో, సుల్తానాబాద, ఒక తాలూకా కేంద్రముగా ఒక బాలికా మాధ్యమిక పాఠశాల కలిగియుండవలెను. చివరకు ప్రస్తుతము యిచట ఒక ప్రాథమిక పాఠశాల లేకపోవడము ఎంతో విచారకరము.

సుల్తానాబాదులోని బాలికలు, తాలుకా పాఠశాలల కేగటానికిజంకుచున్నారు. సమీప గ్రామములనుండి వచ్చు బాలికలు, యిదట బాలికల పాఠశాలలేదనితెలువగానే నిరాశతో వచ్చిన దారి పడుతున్నారు.

ఈవిధంగా బాలికల విద్య ఇడటకుంటు పడుతున్నాదనటానికి సందేహములేదు-

కావున తత్సంబంధమైనశాఖాధికారులు పై విషయములోపునర్విచారణ జరిపి, తిరిగి సుల్తానాబాద్‌లో బాలికా ప్రాథమిక పాఠశాల ఆపై మాధ్యమిక పాఠశాల ఏర్పాటుచేస్తార

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషను యొక్క నెలవారి సమావేశము కార్పొరేషను హాలులో 1956 మార్చి 19 వ తేది సోమవారము సాయంత్రము 5-0 గం॥ జరుపబడును.

(1) గతసభాచర్య ధ్రువీకరణ.
(2) ప్రశ్నలు.
(3) ఇండ్ల నెంబర్ల గురించి హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషను యొక్క తీర్మానము.
(4) స్టాండింగ్ కమిటీ తీర్మానము;- సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషను టోల్ టాక్సుపై మరియు మునిసిపల్ కార్పొరేషను స్టాండింగ్ కమిటీయొక్క న్యాయబద్ధమయిన సంయుక్త తీర్మానములకు సంబంధించిన స్టాండింగ్ కమిటీ తీర్మానముల గురించి మునిసిపల్ సెక్రెటరి మెమొరాండం.
(5) ,, ,, ఉస్మాన్ గంజ్ పన్ను వసూలుగురించి.
(6) 1956-57 సం॥ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికగురించి మునిసిపల్ సెక్రెటరి మెమొరాండం.
(7) స్టాండింగ్ కమిటీ తీర్మానము:- రి ఎసెస్‌మెంటు పథకము గురించి.
(8) ,, ,, 1955 హైద్రాబాద్ లైబ్రరి చట్టము మరియు లైబ్రరిసెస్ యొక్క లేవి గురించి.
(9) ,, ,, మునిసిపల్ చట్టమును ఉల్లంఘించిన వారిని కోర్టులో విచారణ జరుపునిమిత్తము హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషనులో ఇనస్పెక్టర్లు మరియు శానిటరీ ఇనస్పెక్టర్లకు శిక్షణఇచ్చుట గురించి శ్రీ ఎస్. వెంకటస్వామిగారి ప్రతిపాదన.
(10) ,, ,, ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న తాత్కాలిక పనివారి సర్వీసు గడువును పొడిగించుట గురించి.
(11) ,, ,, వాహనముల పన్ను అనుమతిగురించి.
(12) ,, ,, శ్రీ ఖాదర్ మొహియుద్దీన్ ఫ్లోర్-మిల్ సంబంధించిన డబ్బు తిరిగి చెల్లించుట గురించి.
(13) ,, ,, 1955 మునిసిపల్ చట్టము యొక్క 199 ఆర్టికల్ క్రింద ఆస్తిపన్ను రేటు హెచ్చించు ప్రతిపాదన గురించి.
(14) ,, ,, రి ఎసెస్సుమెంటు పని పూర్తి చేయుట గురించి.
(15) ,, ,, ఆక్ట్రాయ్ పన్ను ఆమలు జరుపుట గురించి.
(16) ,, ,, బల్దియా సహకార యూనియన్ లోని డ్రైవర్లు, క్లీనర్ల వేతనములను, పి. డబ్లు. డి. స్టాఫ్ వేతనములకు సమానముగా ఇచ్చు విషయమును కోరుట గురించి.
(17) ,, ,, సుల్తాన్‌బజార్ ఆర్యసమాజమునకు కలిపి గ్రంథాలయభవన నిర్మాణము కొఱకు విరాళము గురించి.
(18) ,, ,, ఫైర్ సర్వీసు ఏర్పాటుకు సబ్‌కమిటీ రిపోర్టు రించి.
(19) ,, ,, మునిసిప ఎన్నిక కార్యక్రమము గురించి.
(20) ,, ,, భిక్షుక సమస్య గురించి.
(21) ,, ,, బీద విద్యార్థులకు కంటి అద్దములు ఇచ్చుట గురించి.
(22) వర్క్సుకమిటీ తీర్మానము:- 1956 జనవరి నెల బిల్డింగ్ పర్‌మిట్ల శాఖ పనిగురించి.
(23) గ్రీవెన్సెస్ కమిటీ తీర్మానము:- 1956 జనవరి & ఫిబ్రవరి నెలల గ్రీవెన్సెస్ కమిటీ పనిని గురించి.

(ప్రేమ్ చంద్)
మునిసిపల్ సెక్రెటరి.

నేటి రాత్రి 8 వ వారము నేటి రాత్రి

ఒక స్త్రీ యొక్క పాతివ్రత్యము, గొప్పతనము చిత్రించుగాథ.

ఎ.వి. ఎం. వారి

'నాగుల చవితి'

(తెలుగు)

తారలు:- యస్. జానకి, యస్. జమున, రఘురామయ్య.

కమల్ మినర్వా లక్ష్మి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

(Trupix) కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్

డల్లెస్ పత్రికా గోష్ఠి

తెలియబరిచిన మరికొన్ని అంశాలు

న్యూఢిల్లీ, మార్చి 12

అమెరికా స్టేట్ కార్యదర్శి జాన్‌ఫాస్టర్ డల్లెస్ శనివారంనాడు జరిపిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో పలువురు వేసినప్రశ్నలకు జవాబిస్తూ యీ దిగువ అంశాలుకూడా తెలియబరిచాడు.

ప్ర: సీటో సమావేశంవల్ల పాకిస్థాన్ తరఫునుండి సరిహద్దు ఉల్లంఘనలు ఎక్కువయ్యాయి తెలుసా?

జ: నాకు తెలియదు. అధికారపూర్వకంగా ఆ విషయంనాకు చెప్పబడలేదు.

ప్ర: అమెరికా ఎన్నికలలోగా నెహ్రూను అమెరికాకు రమ్మని మీరు మళ్ళీ ఆహ్వానించారా?

జ: నెహ్రూ - బిర్‌ల ఉత్తర ప్రత్యుత్తరాలు త్వరలో సంయుక్త ప్రకటనగా వెల్వడగలవు.

ప్ర: నెహ్రూతో చర్చల తర్వాత అమెరికా విధానం ఏమన్నా మారుతుందా?

జ: మారవలసిన అవసరంలేదు. ఉభయ దేశాలమధ్య సంబంధాలు స్నేహపూర్వకంగానే ఉన్నాయి. నెహ్రూతో నా చర్చలవల్ల ఉభయ దేశాలమధ్య అవగాహన ఎక్కువైందనుకుంటాను.

ప్ర: సీటో కమ్యూనిక్‌లో డ్యూరాండ్ రేఖ విషయమేమిటి?

జ: ఇందులో కొత్తలేదు. పాకిస్థాన్, ఆఫ్‌గనిస్థాన్ మధ్య సరిహద్దుగా డ్యూరండ్ రేఖను అన్ని దేశాలూ గుర్తించాయి. అయినా ఉభయ దేశాల వివాదం సరిహద్దుల్ని గూర్చికాదు. కాబట్టి ఉభయ దేశాల నాయకులుకలిసి సంప్రదించుకున్నప్పటికీ వివాదం తీరదు.

ఇండో - చైనా ఒడంబడికలో అమెరికాకు ప్రత్యక్ష సంబంధం ఏమీలేదని మరో ప్రశ్నకు డల్లెస్ జవాబిచ్చాడు. మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు 20వ కాంగ్రెస్‌ను గురించి ప్రస్తావించి డల్లెస్ అందులో గమనింపబడిన పోలియట్ విధానపు మార్పు నిజమైనదో లేక పన్నుగడయోతాను చెప్పజాలనని అదేనిజమైతే ప్రోత్సాహకర వాతావరణమే ఏర్పడవచ్చునని అన్నాడు.

"లైవాన్(ఫార్మోసా)ను గ్రహించడానికి చైనా బలప్రయోగం చేయడానికైనా వెనుకాడడంలేదు. కాని అలా జరుగకుండా చేదామని అమెరికా ప్రయత్నిస్తున్నది. అమెరికాలోని చైనావారు చైనాకు వెళ్లిపోవాలనుకుంటుంటే ఆటంకాలు కల్పించబడుతున్నాయంటున్నారు. కాని యీ పరటాయింపు వ్యవహారంపై అజ్ఞాయిషీ అమెరికాలోని భారత రాయబార కార్యాలయముదే. కాని వారేమీ ఒక్క కంప్లెయింట్ కూడా చేయలేదు. స్వాతంత్ర్యం కోరుతున్న ఏ దేశాన్ని గురించి గాని అమెరికా భిన్నభిన్న విధానాలను అనుసరించడంలేదు. స్వాతంత్ర్యపువిలువ ఎంతటిదో ఒకప్పుడు కాలనీగాఉండి స్వాతంత్ర్య పోరాటం సరిపిన అమెరికాకు తెలియనిది కాదు అనికూడా డల్లెస్ వివిధ సమస్యలనుగూర్చి వివరిస్తూ తెలిపాడు.

కుర్చీల రైలు పెట్టె

న్యూఢిల్లీ, మార్చి 12

ఉత్తరరైల్వేలో ఢిల్లీఅమృత్‌సర్ లమధ్యమెయిలులో మొదటితరగతి ప్రయాణీకుల నిమిత్తం కుర్చీల రైలు పెట్టెఒకటి ప్రవేశపెట్టబడింది- బొంబాయిలోని కేంద్ర రైల్వే శాఖకు రైలు పెట్టెల మరమ్మతు యంత్రాగారంలో యీరైలుపెట్టెలో తన సౌకర్యాలన్నీ అమర్చబడ్డాయి-

ఈ పెట్టెలో ఒకభాగంలో కొద్దిమంది ప్రయాణించే ప్రయాణీకులకు 16నుండికి కుర్చీలు ఉంటాయి. మిగతాభాగంలో మామూలు పరికారం సీట్లు ఉంటాయి-

ఆగ్నేయ ఆసియా రాజ్యాల సలహా సమితి

కరాచి, మార్చి 12

ఆగ్నేయ ఆసియా రాజ్యాల సలహా సమితియొక్క ఆయుధ నిపుణుల ప్రతినిధి వర్గం ఈదేశాలలో ఏప్రాంతాలకు యుద్ధ ప్రమాదం కలదో అక్కడ ఎట్టి నిరోధక చర్యలు తీసుకొనాలో ఆలోచించినది. ఈ సమావేశం రహస్యముగా జరిగినది.

అజంతా కొండలవద్ద ప్రత్తిసేద్యం

బొరంగాబాదు, మార్చి 12

బొరంగాబాదులో అజంతా కొండలకు సమీపాననున్న దిగువ భాగములలోని వ్యవసాయదారులకు 197/3 రకము ప్రత్తివిత్తులను పంచిపెట్టుటకు వ్యవసాయ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ పై.జి. తాల్నికర్ బల్గాన్ వెళ్ళారు. శ్రీ తాల్నికర్ వ్యవసాయదారులకు విత్తులను పంచిపెట్టడం విషయంలో బొంబాయి ప్రతినిధి శ్రీ అంబికాతో ముచ్చటిస్తారు. 40,000 ఎకరములకు పైగా నాటుటకు సరిపడు విత్తులను 190 గ్రామాలలో వ్యవసాయదారులకు పంచుతారు.

బొరంగాబాదు జిల్లా క్రింది భాగములోనున్న సోయగాల్ మహాల్ ప్రాంతము అజంతా కొండలచేపేరు చేయబడుచున్నది. అందుచే ప్రత్తి వ్యవసాయదారులకు ప్రత్తిని హైదరాబాదు రాష్ట్రంలో విక్రయించుటకు కష్టమగునని పేర్కొనబడినది. సోయగాల్ మహాల్ ప్రాంతంలో నున్న ప్రజలకు వీలుగా నుండుటకు బొంబాయి రాష్ట్రంలోను, జిలగాంలోను ప్రత్తి అమ్ముటకు అధికారమును పొందే నిమిత్తం హైదరాబాదుప్రభుత్వము బొంబాయి ప్రభుత్వమును కోరినది. (ఎ-ఎస్-ఎస్)

బావుల త్రవ్వకం

తక్కావి అప్పుల నిలుపుదలపై

బొరంగాబాద్ ప్రజల్లో అసంతృప్తి

బొరంగాబాద్, మార్చి 12

బావులత్రవ్వకం నిమిత్తం ప్రభుత్వం తక్కావి అప్పులను మంజూరు చేయడం మానివేయనిశ్చయించినట్లు తెల్లడించబడినందున ప్రజలలోఅసంతృప్తి కలుగుతున్నది.

వ్యవసాయదారులకు ఉచితంగా ఎరువులు సప్లయి చేసినందువల్ల ఏమి ఫలితాలు సాధింపబడ్డాయో పరిశీలించడానికి నేడే కేంద్ర ప్రభుత్వ ఐ-సి-ఆర్ డిప్యూటీకమిషనర్ ఇక్కడికి వస్తున్నారు. వ్యవసాయశాఖ పేలాది టన్నుల ఎరువునువ్యవసాయదారుల కిదివరలో పంచిఉంది.

వైద్యవిద్యార్థి విచిత్ర మరణం

కలకత్తా, మార్చి 12

శనివారంనాడు యిక్కడి ఆర్. జి. కార్ వైద్యకళాశాలలో చదువుతున్న ఒక 22 సంవత్సరాలవిద్యార్థి విచిత్ర పరిస్థితులమధ్య చనిపోయాడు ఆతని శవం ఆతడు పడుకున్నగదిలో బెడ్‌షీటులో చుట్టబడి పడిలిపెట్టబడింది. పోస్టుమార్టం జరుపగా గొంతు నులుముటవల్ల చనిపోయినట్లు బయల్పడింది. ఆ విద్యార్థితోకలిసి హాస్టలులోఉండే మరిఇరువురువిద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. (యు- పి- ఐ)

డల్లెస్ కొలంబో రాక

కొలంబో, మార్చి 12

అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నిన్ననే బయలుదేరి కొలంబో చేరాడు. ఆయన ఢిల్లీలో సహకారిలో చర్చలను ముగించుకొని కొటేలావాలాతో చర్చల నిమిత్తం డల్లెస్ ఇక్కడకు చేరాడు.

ప్రణాళికా వారం

ఢిల్లీలో మార్చి 17 నుండి

న్యూఢిల్లీ, మార్చి 12

కేంద్ర రక్షణ మంత్రి డా॥ కె. ఎన్. కట్జూ యీనెల 17 వ తేదీన ఢిల్లీ ప్రజా స్వామ్య వ్యవస్థ నాల్గవ వార్షికోత్సవ సందర్భంగా ఢిల్లీలో ప్రణాళిక వారాన్ని ప్రారంభింపనున్నారు. ఈప్రణాళికా వారం భారత దేశంలో జరుపబడడం ఇదే మొదటిసారి.

ఈ ప్రణాళికావారము ఉద్దేశం పంచవర్ష ప్రణాళికను ప్రచారము కావించడమే.

ద్రాక్షపండ్ల ప్రదర్శనం

బొరంగాబాదు, మార్చి 12

1956 మార్చి 17 వ తేదీన హైదరాబాదులో జరుగు అఖిలభారత ద్రాక్షపండ్ల ప్రదర్శనమునకు బొరంగాబాదునుండి 50 రకముల ద్రాక్షపండ్లు పంపబడగలవు. ఈ ప్రదర్శనమునకు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీఅతుల్ ప్రసాద్ జైన్ ప్రారంభోత్సవం చేస్తారు. (ఎ-ఎన్-ఎస్)

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, మార్చి 14

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 పి. విశ్వనాథం: వీణ 7-45 క. వా, 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-50 ఎస్. వి. వటాస్కర్: రాగ్ అసావేరి (తీన్‌తాల్, తరానా) 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మిలేజులేగానే (రి), 12-50 సు వా, 1-00 శాస్త్రీయ సంగీత్ (రి), 1-10 గానమంజరి (రి), 1-50 తె. వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 పి. కుప్పస్వామి: వయోలిన్ 6-00 కన్నడ కార్యక్రమము 6-30 క్రీడారంగము సమీక్ష (ఉర్దూ) 6-40 స్థానికప్రకటనలు 6-45 గ్రామసీమ గ్రామకక్షలు నాటిక రచన: శ. ఎల్. నరసింహారావు 7-00 తె. వా; 7-30 గ్రామసీమ, తోటవంటలు: పేటకు ప్రసంగము జాతీయ విస్తరణ ప్రణాళికా శ్రాంతాల ప్రగతి: మిరియాల గూడప్రాంతము సమీక్ష వార్తలు, అభిప్రాయములు బజారు ధరలు, వాతావరణము 7-45 అబ్దుల్‌హమీద్ ఖాన్, ఫుజిల్ 8-00 బలిదానం రవీంద్రవి రచనకు రేడియో అనుసరణ: ముల్లవరపు విశ్వేశ్వరరావు 8 30 జాతీయ కార్యక్రమం: ఆంధ్రసంగం ఢిల్లీనుండిరిలే. 8-50 సుహక్కుద్ ఖాన్: తబ్లా 9-00 ఆం. వా, 9-15 ఉ వా, 9-30 కౌటిల్యకే అర్థిక విచార్: నగర్ బొర్‌గ్రామ్ ప్రసంగము (హిందీ) 10-00 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం(బొంబాయి నుండి రిలే) 10-30 ప్రసారసమాప్తి.

అల్జీర్స్‌లో హింసాకాండ

ఐరోపీయులపై దౌర్జన్యాలు

అల్జీర్స్, మార్చి 12

దాదాపు 2 వేల మంది క్రోధఘూర్ణితులైన ముస్లిములు చెలరేగి ఐరోపీయుల కార్లమీదపడి వాటిని చెడగొట్టి కిటికీల గాజు తలుపులు విరగగొట్టి లోన ప్రవేశించి ఐరోపీయుల ముఖాలమీద ఉమ్మివేసి హింసాకాండకు పాల్పడ్డారు

ఇక్కడికి దగ్గరలోని ఒక క్రీడోత్సవం జరుగుతున్న సందర్భంలో యీ హింసాకాండ ప్రారంభమైంది.

స్టేడియం బయటగల 40 కార్లు చెడగొట్టబడ్డాయి. వందలాది ఐరోపీయులపై దౌర్జన్యం జరుపబడింది. తనను గాయపరుప వచ్చిన ఒక ముస్లిమును అరెస్టు చేయడానికి ప్రయత్నించిన ఒక పోలీసుపై ప్రజానీకం దాడిజరుపగా రక్షణదళాలు వచ్చి ఆ పోలీసును కాపాడాయి.

నిన్న అల్జీర్స్‌లో తిరిగి హింసాకాండ ప్రజ్వరిల్లిన సమయములో 6 గురు విప్లవవాదులు కాల్చివేయబడ్డారని గతరాత్రి ప్రకటనద్వారా తెలుస్తున్నది.

అనేకచోట్ల విప్లవకారులు చాలా ఆస్తిని ధ్వంసంచేశారు. (యు. పి. ఐ)

రష్యన్ నాయకుల సొంతరక్షణ ఏర్పాట్లు

బ్రిటన్ పర్యటనా సందర్భంలో

లండన్, మార్చి 12

సోవియట్ ప్రధాని నికొలాయ్ బుల్గానిన్, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నికితాక్రుశ్చేవ్‌లు బ్రిటన్‌లో పర్యటించే సమయంలో సోవియట్ అధికారులు తమ ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు కావించుకొంటారట. ఇందుకోసమని జనరల్ ఇవాన్ అలెగ్జాండ్రొవిచ్ సెరోవ్ త్వరలో బ్రిటన్‌కు రానున్నట్లు తెలుస్తున్నది.

స్కాట్లండ్‌యార్డు వారుకూడా వారి ఏర్పాట్లు వారుచేస్తారట. (యు- పి- ఐ-)

పద్మశాలి యువజనోపసంఘము

సభ్యులు శ్రీ జి. నారాయణస్వామి అధ్యక్షతన 11 వ తేదీన సమావేశమై త్వరలో యీవత్సరసమావేశాన్ని ఏర్పాటుచేసే ప్రయత్నాలు జరుపడానికి నిశ్చయించారు.

కాందిశీక విద్యార్థులకు నిలయం

న్యూఢిల్లీ, మార్చి 12

దక్షిణ కలకత్తాలో గారియాపద్ద 14 ఎకరాల స్థలంలో ఒక విద్యార్థి నిలయాన్ని నిర్మించేనిమిత్తం పునరుద్ధరణశాఖవారు రామకృష్ణ మిషను ఆశ్రమానికి 4 లక్షల 80 వేలరూపాయలవిరాళంయిచ్చారు. ఈవిద్యార్థి నిలయంలో సుమారు 200 మంది విద్యార్థులకు ఆశ్రయం యివ్వబడుతుంది. ఆశ్రయం యిచ్చేవారిలో ఎక్కువమంది తూర్పు పాకిస్థాన్ నుండివచ్చిన కాందిశీకులుఉంటారు. స్థలంమాత్రం రామకృష్ణమిషన్ వారి స్వంతడబ్బుతో కొంటున్నారు.

గ్రామ సేవికలకుశిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 12

సమాజ వికాసకార్యక్రమప్రాంతాలలో పనిచేయడానికి యిప్పుడు భారతదేశంలోని పలు ప్రాంతాలలో గల 27 శిక్షణ కేంద్రాలలో మొత్తం 357 మంది గ్రామసేవికలు శిక్షణ పొందుతున్నారని, వారికి గృహ నిర్మాణం కుటుంబ నిర్వహణ మాతాశిశు సంరక్షణ ఆరోగ్యం, వ్యవసాయ విషయాలలో శిక్షణ యివ్వబడుతున్నదని కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ నేడు రాజ్యసభలో శ్రీ ఎం. వలీవుల్లా ప్రశ్నకు చెప్పిన సమాధానంలో పేర్కొన్నారు.

వివాహం

హైదరాబాదు, మార్చి 12

ది- 15-3-56 రోజున ఉదయం గం॥ 9-15 నిముషములకు జ్యోత్స్నజోత్తములచే నిర్ణయింపబడిన శుభలగ్న పుష్కరాంశ సుముహూర్తమున నందనాల రాజయ్యగారి జ్యేష్ఠ పుత్రుండగు చి॥ డా. యం. సి. మోహన్ రావు కు॥ రా॥ శ్రీ॥కి॥ శే॥ మన్నె నర్సయ్యగారి తృతీయపుత్రిక యగు చి॥ సౌ॥ అనుసూయాదేవిని ఇచ్చి యాకుత్‌పుర ఆర్యసమాజ్ మందిరములో వైదికరీతిగా శుభపాణిగ్రహణ మహోత్సవం జరుపబడును.

కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్ కోయిలకోడ్
మద్రాసు గవర్నమెంట్ వాణిజ్య శాఖయొక్క ప్రాంచి.

ప్రత్యేక మ్యాటినీ ఆటలు.
మంగళవారం (13-3-53) నుండి గురువారం (13-3-53) వరకు
ప్రతి రోజు సా॥ 2-30 గం॥

భరణివారి గొప్ప కానుక.

"చక్రపాణి"

తా॥ భానుమతి, నాగేశ్వరరావు

ప్రభాత్ టాకీస్ హైదరాబాద్.

నేడే చూడండి. నేడే చూడండి.

9 వ సంయుక్త వారం

మహాకవి కాళిదాసు

ఆవేబాబా

40 దొంగలు

తెలుగులో మొదటిపూర్ణపంచరంగుల చిత్రం

డైరెక్షన్: T. R. సుందరం. B.A. B.Sc. (Leeds)

తారాగణం P. భానుమతి, M. G. రామచంద్రన్, వగైరా.

ప్యారమౌంట్ సాగర్ మార్కండేయ

సికింద్రాబాద్. హయిద్రాబాద్. వరంగల్.

Cima) పూర్ణారిలీజ్.

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము. నేటి రాత్రి

గోకుల్ వారి

'కనకతార'

తారలు: వరలక్ష్మి, రంగారావు. గుమ్మడి, అమర్‌నాథ్, కుటుంబరావు.

దీపక్ మహల్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

చౌదరి వరంగల్.

Cima. దమ్రియా విడుదల.

నేటి రాత్రి 6 వ సంయుక్త వారము. నేటి రాత్రి

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

'ఏక్ - హి- రస్తా'

తారాగణం: అశోక్ కుమార్, మీనాకుమారి, జీవన్, రూపకుమార్, సునిల్‌దత్, రాధాకృష్ణన్.

దిల్‌షాద్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాదు.

Cima ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్ లిమిటెడ్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఒక పవిత్రమైన భారత స్త్రీ యొక్క త్యాగము, గొప్పది! భ్రమింపచేయునది. వినోదముకావించునవి.

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిమ్ కంపెనీ వారి

"నాగపంచమి"

(తెలుగు)

తారలు:- అంజలి, ఎస్. వరలక్ష్మి, వి. నాగయ్య, కన్నాంబ, బుమ్మేంద్రమణి.

దర్శకత్వము: కె. బి. నాగభూషణం.

చిత్రా సికింద్రాబాద్. రహత్ మహల్ ముషీరాబాద్.

శ్రీరాజరాజేశ్వరి వరంగల్.

15-3-56 నుండి. సాగర్ హైద్రాబాద్:

(Trupix) ఫ్రమియా రిలీజ్

వారపేట్యువ్యాపారులు

గుబ్బా బుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం॥ 4941
(కల్దారు సేట్లు)
హైద్రాబాద్ 9-3-56

120 సేర్లు పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం కొ॥	47-0-0	48-8-0
సాంబర్లు కొ॥	48-0-0	50-0-0
సాంబర్లు కొ॥	51-0-0	52-7-0
సాంబర్లు పొ॥		62-0-0
నూకలు	39-0-0	41-0-0
వరంగల్ సాంబర్లు	63 0-0	68-0-0
కందులు పెద్దవి	40-8-0	43-0-0
కందులుచిన్నవి		39-12-0
సెనగలు	37-8-0	38-0-0
పెల్లం	28-0-0	34-0-0
తెల్లజొన్నలు	35-0-0	40-8-0
మిరపకాయలు	155-0-0	230-0-0
పసుపు	115-0-0	120-0-0
ఉల్లిగడ్డ	12-0-0	16-0-0
నింతపండు కొ॥	41-0-0	50-0-0
కుసుమలు		41-0-0
తెల్లనువ్వులు	80-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥ (నం॥ 1 కి)		51-0-0
బోధన్ శక్కరి(నం॥ 1 కి)		90-0-0
ఆముదాలు	45-15-0	47-0-0
పెద్దకందిపప్పు	54-0-0	55-0-0
చిన్నకందిపప్పు	49-0-0	50-0-0
శనగపప్పు	45-0-0	46-0-0
పెసరపప్పు	54-0-0	58-0-0
మినుపపప్పు	73-0-0	76-0-0
లంకపిండి		48-0-0
పులుసులు	20-0-0	21-0-0
ధనియాలు	73-0-0	75-0-0

12 సేర్ల మణుము

అల్లం	6-0-0	7-0-0
రుయ్యలగడ్డ	3-0-0	5-8-0
పల్కునూనె		14-12-0
ఆలుగడ్డ		3-0-0

40 సేర్ల మణుము

నెయ్యి	100-0-0	110-0-0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

గ్రామ వార్తలు

పట్టణ మున్సిపల్ ఉపాధ్యక్షుని ఎన్నిక

మంచిర్యాల, మార్చి 12

శ్రీ ఎం. అర్జునరావుగారి అధ్యక్షతన మంచిర్యాల పట్టణ పురపాలక సంఘ సమావేశము 8 వ తేదీన జరిగెను. సమావేశములో స్వర్గీయ మేఘనాథ్ సాహా ఆచార్యనరేంద్రదేవ శ్రీ జి. వి. మావలంకర్ గార్ల మరణానికి సంతాప తీర్మానము ఆమోదింపబడి రెండు నిమిషములు మౌన ప్రార్థనలు జరిగినవి.

ఉపాధ్యక్ష పదవికి శ్రీ అర్జున్ రావుగారు రాజీనామా యిచ్చినందున కొలది దినములుగా ఆపదవి కాలీగా ఉండెను. ఆస్థానమునకు శ్రీ యస్. యల్. కాంతంగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి. కొత్తగా ఎన్నికైన ఉపాధ్యక్షులను అభినందించుచుండు రాములు కె. వి. రమణయ్య శ్రీ బి- ఎస్- శర్మగారలుకూడా అభినందించుతూ ఉపన్యసించిరి

శ్రీ గురూజీ జయంతి

వరంగల్, మార్చి 11

స్థానిక రాష్ట్రీయ స్వయం సేవక సంఘం పక్షాన 8వ తేదీన సంఘనిర్మాణ కార్యక్రమము జరిగెను. సంఘనాయకులు శ్రీ గోల్వాల్కర్ (గురూజీ) 51వ జన్మదినోత్సవం జరుపబడింది. సుమారు 2 వేల వరకు నిధి కూడా సేకరించబడినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి కాసుగంటి రాజేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

చలమచర్ల రంగాచార్యులు విశ్వనాథ వెంకటేశ్వర్లు, కె. నారాయణరావు (జిల్లాప్రచారక్)గార్లు గురూజీ సేవానిరతిని గూర్చియు వారి గుణగణాలనుగూర్చి ఉపన్యసించారు.

గీత్ సమితి శివరాత్రి కార్యక్రమం

కుల్కాజ్‌గిరి, మార్చి 12

మహాశివరాత్రి జాగరణార్థమై శనివారమునాటి రాత్రి 10 గంటలకు స్థానిక ధర్మశాలలో గీతాసమితి వారు రెండు నాటకములు ప్రదర్శించిరి- వీటిలో ప్రయోజన విద్యా వ్యాప్తికై శ్రీ కె- నారాయణరెడ్డి గారు వ్రాసిన రాయుడు అను గేయ నాటిక ఒకటి శ్రీ గజవెల్లి విభుమౌళి శాస్త్రిగారు ఈ ప్రదర్శనలకు సంగీత దర్శకత్వము వహించిరి- తదుపరి మియ్యికుంట తోటలో శ్రీ శాస్త్రిలవారిచే రామాయణ బుజ్జి కథ కాలక్షేపము తెల్లవారుజాము వరకు జరిగెను-

ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖ

నర్సంపేట, మార్చి 12

ఈ నెల ఆరవ తేదీన నర్సంపేటలోని ఆంధ్ర సారస్వతాభిమానులైన కొంత మంది పురజనులు పోతనాంధ్ర గ్రంథాలయంలో సమావేశమై సారస్వతాభివృద్ధికి వలయు సమస్యల చర్చించారు. ఈ సమావేశమునకు రెడ్డిపెద వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ముఖ్యంగా గత సంవత్సరం నర్సంపేటలోని పరిషత్తు పరీక్షా కేంద్రాన్ని యెత్తివేయడంవల్ల వెనుకబడిన ఈ తాలూకాకు ఎంత నష్టం జరిగిందో అందరూ గుర్తించారు ఇక్కడ పరిషత్తు శాఖను పునరుద్ధరించుటకు గాను, పరీక్షా కేంద్రాన్ని నిర్వహిస్తూ వెనుకబడిన ఈ ప్రాంతంలో విద్యా ప్రచారం చేయుటకు గాను ఈ క్రింది సభ్యులతో తాత్కాలిక కార్యవర్గం ఎన్నికైంది-

వ్యవస్థాపకులు శ్రీ నాంపల్లి నర్సయ్యగారు అధ్యక్షులు:- శ్రీ రెడ్డి పెదవెంకట రెడ్డిగారు- కార్యదర్శి పెండెం కట్టయ్య సభ్యులు:- అడపా ప్రహ్లాదజి- నదానంద్ వి- సమ్మయ్య డి- రమణయ్య గట్టు లక్ష్మీనరసయ్య డా॥ రామస్వామి కె- వెంకట్రాము నర్సయ్య గార్లు-

చేనేత సహకార సంఘం

చేర్యాల, మార్చి 12

చేర్యాల చేనేత సహకార సంఘం విదవ వార్షికోత్సవం4 వ తేదీన శ్రీ బొజ్జం నర్సింహులు (హైద్రాబాద్ రాష్ట్ర బ్యాక్‌వర్డ్ క్లాస్ అధ్యక్షులు)గారొనర్చిన పతాకోత్సవముతో ప్రారంభమయ్యెను-

పాఠశాల వార్షికోత్సవము

పండూరు, మార్చి 12

స్థానిక మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవము 4వ తేదీన ఝుండా వందనముతో ప్రారంభింపబడెను. శ్రీ పి. వెంకటరామారావు (విద్యాశాఖ ఇన్‌స్పెక్టర్ నల్లగొండ) గారు అధ్యక్షత వహించిరి.

స్థానిక ప్రధానాధ్యాపకులు బి. శ్రీనివాసరావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించిరి.

అధ్యక్షులు తమ అధ్యక్షోపన్యాసములో పాఠశాల సర్వతోముఖాభివృద్ధికై ప్రధానోపాధ్యాయునితో సహకరించుటకై స్థానిక ప్రముఖులను కోరిరి. ఆటలు మొదలైన వానిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచబడెను. డ్రామాలు, విచిత్రవేషముల ప్రదర్శనములుకూడ జరుపబడును.

టీచర్స్‌క్లబ్ వార్షిక ఉత్సవము

పర్కి, మార్చి 12

'టీచర్స్ క్లబ్' యొక్క వార్షిక ఉత్సవము 8-3-56 నజరుపబడెను.

గ్రూప్ ఫొటో అనంతరం శ్రీ వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి రిపోర్టు చదివిరి.

శ్రీ సిద్దీక్ హుసేను ఫారూఖిగారు మాట్లాడిరి. రాత్రికి డిన్నర్ జరిగెను

బదిలీలు

కొత్తగూడెం మార్చి 12

నం॥ 3 పట్టణ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ షేక్ ఇమామ్ మెదక్‌కు బదిలీఅయినారు- షేక్ ఇమామ్ గారి స్థానములో శ్రీకృష్ణారావు నాయుడు ఉంచబడ్డారు.

అస్పృశ్యతా నివారణ ప్రచారము

మానుకోట, మార్చి 8

ఈ సంవత్సరము కొరివి జాతరలో యీనెల 16వతేదీ నుండి హరిజన సంఘము వైపునుంచి అంటరాని తనముగురించి ప్రచారము చేయబడును గత సంవత్సరమువలె ఈ సంవత్సరము గూడా బహిరంగ సమావేశములు జరుపబడెను. మరియు గత 13 సంవత్సరములవలె ఈ సరివత్సరముగూడా అఖిల వైద్యాలయాలను ఏర్పాటుచేసి జాతరకువచ్చే ప్రజలకు ఉచిత ప్రాథమిక చికిత్స చేయబడు ఉచితవైద్యశాలలు నెలకొల్పబడును.

ఆటల పోటీలు

చిన్న చింతకుంట మార్చి 9

ఆత్మకూరు తాలూకాలో చేరిన ఈ కేంద్రములో మార్చి 2,3 తేదీలలో ఆటలపోటీలు జయప్రదముగా జరిగినవి. సుమారు (15) పాఠశాలలును మరియు రెండువందలకుపైగా విద్యార్థులును పాల్గొనియుండిరి- ఇక్కడికి వచ్చిన విద్యార్థులందరికిని భోజనవసతులు కల్పించబడియుండెను. శ్రీయుత జి. బాలయ్య ప్రధానోపాధ్యాయులు కోరగా ఇక్కడి ప్రముఖులైన, 1 శ్రీ పంతులు కురుమయ్యగారు రెడ్డి బీద; 2- శ్రీ మొహినొద్దీన్ శేర్, ఆజంబీడి; 3 శ్రీ ఇస్మాయిల్ శేఖ్, చాంద్‌మార్కు బీడగారలు రూ. 2501-1-0 లు బహుమాకరించిరి. శ్రీయు తపంతులు కురుమయ్యగారినహకారముముక్కలి ప్రశంసనీయము. పాఠశాలాభివృద్ధికై వీరి కృషి మరియు త్యాగము ఆదర్శనీయములు వీరిప్రోత్సాహము వల్లనే ఇక్కడి ఆటలపోటీలు జయప్రదముగా జరిగినవి.

మధ్యాహ్నం రాష్ట్ర ఆహార సరఫరా శాఖా డిప్యూటి మంత్రి గౌ॥ శ్రీ అరిగె రామస్వామిగారు సభ ప్రారంభించిరి- మంత్రిగారికి సంఘపక్షమున మరియు కాంగ్రెస్ కమిటీ పక్షమున సన్మాన పత్రములు ఇవ్వబడినవి తదుపరి చేనేతక్లబ్‌కు మంత్రిగారు ప్రారంభోత్సవంచేశారు కార్యదర్శి నివేదిక అనంతరము నూతనతీర్మానములు అంగీకరింపబడినవి- క్రొత్త కార్యవర్గమును దిగువ ప్రకారము ఎన్నుకొనైనది-

అధ్యక్షులు శ్రీ ఆడెపు శంకరయ్యగారు ఉపాధ్యక్షులు శ్రీ కొంపెల్లి పెంటయ్యగారు కార్యదర్శి శ్రీ వీరబత్తి వివిదల్‌గారు కోశాధికారి శ్రీ కూరపాటి నర్సయ్యగారు సభ్యులు శ్రీ పాశికంటి ముల్లయ్యగారు శ్రీ పాంపోదయ్యగారు శ్రీ చుంచు సత్యయ్యగారు శ్రీ యిప్పకాయల సత్యనారాయణగారు శ్రీ ఏళ్ళ శంకరయ్యగారు శ్రీ చిరుముల్ల నారాయణగారు శ్రీ ఆడెపు నారాయణగారు,

బడ్జెట్ అక్రమ వెల్లడి బాధ్యులైనవారి అరెస్టు

త్వరలో కేసులు పెట్టబడుతాయని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12

రాష్ట్రపతి భవన్‌లోఉన్న ప్రభుత్వ ముద్రణాలయంనుండే కేంద్ర బడ్జెట్ అక్రమవెల్లడి జరిగినట్లు స్థిరపడిందని నేడు లోకసభలో ప్రధానినెహ్రూ ప్రకటించారు.

ముద్రణకొరకు పంపబడినబడ్జెట్ ముసాయిదా పత్రాలు కొందరి చేతులలో పడ్డాయి. వారిలో ఇరువురు అరెస్టుచేయబడ్డారు. అనలు బడ్జెట్ సమాచారాన్ని బయటకు పొక్కజేసిన వ్యక్తికూడా అరెస్టు చేయబడినట్లు ప్రధాని నెహ్రూ తెలియబరిచారు.

ఇంకెవరైనా యీబడ్జెట్ అక్రమ వెల్లడితో సంబంధం కలిగిఉన్నారా లేదా అని విచారణలు సాగుతూనే ఉన్నాయి. అరెస్టయిన వారిపై త్వరలో కేసులు పెట్టబడుతాయి.

ఇటువంటి ప్రకటననే నేడు రాజ్యసభలో హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ కావించారు.

లోకసభలో ప్రధాని నెహ్రూ బడ్జెట్ అక్రమ వెల్లడినిగురించి ప్రకటనచేసిన అనంతరం ప్రతిపక్ష సభ్యులు యీ విషయాన్ని ప్రివిలేజెస్ కమిటీకి నివేదించాలని కోరారు. డా॥ లంకసుందరం (న్య) మాట్లాడుతూ బడ్జెట్ అక్రమవెల్లడి పన్నులను కట్టకుండా ఎగవేయడం మొదలైనవి సభ ప్రత్యేక హక్కులకు సంబంధించినవి కనుక మామూలు పోలీసువిచారణ, న్యాయసంబంధ చర్యలుకాక ప్రివిలేజెస్ కమిటీకికూడా నివేదించాలని వాదించారు.

తర్వాత స్పీకర్ శ్రీ అనంతశయన అయ్యంగార్ బడ్జెట్‌లీకేజిని గురించి తనకు తెలియబరచబడిన వివరాలను, వాయిదా తీర్మానాల త్రోసివేతనుగూర్చి వివరించారు.

మరి ఇటువంటి తీవ్రమైన విషయం జరిగినప్పుడు ఎవరుగాని ప్రధానికి, మంత్రివర్గానికి తెలుపవలసిన అవసరంలేదా అని కౌంసిల్ ప్రశ్నించారు.

ప్రివిలేజెస్ కమిటీకి యీ విషయం నివేదించాలన్న వాదంమరొకసారి డా॥ లంకసుందరం కావించారు.

నెహ్రూ, ప్రభుత్వం అంతా పార్లమెంటు చేతులలో ఉందన్నారు.

వివరాలన్నీ సమీక్షించి తన రూలింగ్ తర్వాత ఇస్తానని స్పీకర్ ప్రకటించారు. (యు.పి.ఐ)

దక్షిణ ధ్రువ ప్రాంతం

ఫిలిం తీయడానికి వాల్టు డిస్నీ ఫొటోగ్రాఫర్ల పయనం

న్యూయార్క్, మార్చి 12

దక్షిణ ధ్రువప్రాంతానికి వెడుతున్న అమెరికన్ నావికాదళంవెంట వాల్టు డిస్నీ ఫొటోగ్రాఫర్లు ఇద్దరు వున్నారు. అంతర్జాతీయ భౌతిక భూగోళశాస్త్ర సంవత్సరంలో (1957 జూలై 1 నుంచి 1958 డిసెంబరు1 వరకు) జరుగనున్న శాస్త్ర పరిశీలనలలో ఈ నావికాదళం పాల్గొంటుంది.

లాయిడ్ బీడ్, ఎల్మోన్ జోన్స్ లిద్దరూ శీతల వాతావరణంలో ఫిలిం తీయడంలో నిపుణులు. పరిశోధన కార్యక్రమమిప్పుడు ప్రారంభదశలో జరిగే నిర్మాణానికి సంబంధించిన అంశాలను వీరు నావికాశాఖ ఫొటోగ్రాఫర్ల సహకారంతో రంగుల ఫిలింగా తయారుచేస్తారు.

దక్షిణ ధ్రువపరిశీలన కార్యక్రమాన్ని గురించిన ఈ ఫిలిములను అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీవారు 1958 వసంతకాలంలో టెలివిజన్ ద్వారా ప్రసారం చేస్తారు. ఫీచర్ చిత్రాలంత నడివిగల చలన చిత్రాన్ని తయారుచేయడానికి కూడా ఈ ఫిలిం ఉపయోగించబడుతుంది.

ఫిల్ము సెన్సార్లు

అయిదేళ్ళలో జరిగిన కృషి

బొంబాయి, మార్చి 12

శ్రీ ఎమ్. డి. భట్ అధ్యక్షతన ఫిల్ము సెన్సార్ల కేంద్రబోర్డు మార్చి 8వ తేదీన 20వ త్రైమాసిక సమావేశం జరిపింది. సెన్సార్షిప్‌లో సమస్యలన్నీ సాధించే నిమిత్తంముద్రాసు కలకత్తా ప్రాంతీయ సలహా సంఘాల సభ్యులు కూడా తిరిగి ఆహ్వానించబడ్డారు.

ఈ సమావేశంతో కేంద్ర సెన్సారుబోర్డును సెలకొల్పి అయిదు పూర్తి అవుతాయి. ఫిల్ము సెన్సార్ల కేంద్ర సంస్థలో ఈ క్రింది సభ్యులు ఉన్నారు-

శ్రీ ఎమ్. డి. భట్ అధ్యక్షులు శ్రీ ఎమ్. సత్యనారాయణ శ్రీమతి వయొలెట్ అల్వా ప్రొ॥ఆర్-డి సింహ దిన్కర్ ప్రొ॥ ఎస్-కె సిద్ధాంత శ్రీ కార్లు కె. ఖండలవాలా శ్రీ వి. కాంతారాం.

ఈఅయిదేళ్ళలో ఫిల్ము సెన్సారు బోర్డు వారికి మొత్తం 9,824 విదేశీ చిత్రాల ప్రదర్శనకు అనుమతి కోరుతూ దరఖాస్తులు దాఖలు చేయబడ్డాయి. 1951లో 1782 దరఖాస్తులు రాగా 1952లో 2413 దరఖాస్తులు వచ్చాయి. పోతే 1953లో 21,172 దరఖాస్తులూరాగా 1955లో 18,70 దరఖాస్తులు వచ్చాయి.

1955లో 48 ఫీచరు చిత్రాల ప్రదర్శనకు అనుమతి నిరాకరింపబడింది. 1951లో అయిదు చిత్రాలకు మాత్రమే అనుమతిని నిరాకరింపడం జరిగింది.

వెండి, బంగారు ధరలు

నముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం
సిదంబర్ బజార్.
టెలిఫోన్ నం. 4890
హైద్రాబాద్, మార్చి 12

బంగారం	100-4-0
అశోకచక్ర	100-10-0
నవరసు	63-0-0
వెండి 100 తు॥	177-0-0
దిల్లర తు 1 కి	1-12-6

ముందుముందు జరుగనున్న శాస్త్ర పరిశీలనకార్యక్రమాలకుకావలసినవసతులేర్పరుస్తున్నవారి కార్యకలాపాలను డిస్నీ కెమెరామెన్ ఫిలింగా తయారుచేస్తారు. ట్రాక్టర్లు లాగేచలనము బస్సు దరిమిలా ఉపయోగించడానికిగాను లిటిల్ అమెరికానుండి మేరీబిర్డులాండ్‌లోని ఒకచోటువరకు మార్గాన్ని ఏర్పాటుచేస్తున్నప్రత్యేక పర్యాలోకన దళం జరిపే కృషిని కూడా వారు ఫొటోగ్రాఫులుతీస్తారు.

జర్మన్ చిత్రకళా ప్రదర్శనం

న్యూఢిల్లీ, మార్చి 12

ప్రపంచ ప్రఖ్యాతిచెందిన జర్మన్ చిత్రకారులయిన పాల్ క్లే, వాసిలీ కాండిన్‌స్కీ, ఓస్కార్ కొకొచికా ఫ్రాన్‌సూర్క్స్, మార్క్స్ ఎర్న్‌స్టు, జార్జి గ్రాడ్, లియొనెల్ ఫెనింగర్, మాక్స్ లీబెర్‌మాన్, ఎమిల్ నోల్డె ప్రభృతులచిత్రాలు భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ, భారతదేశంలోనిజర్మన్‌రిపబ్లిక్ రాయబారి కార్యాలయాలవనువులకళాకళా అకాడమీ వారు ఈ ప్రదర్శనాన్ని న్యూఢిల్లీలోని జైపూర్ భవనంలో ఏర్పాటుచేశారు.

భారత విదేశాంగ ఉపమంత్రి శ్రీఅనిల్ కె. చందా మార్చి 10వ తేదీన ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్రదర్శనం మార్చి 11 నుంచి21వరకూఉంటుంది.

మహిళా ఆస్పత్రుల సంక్షేమ కార్మిక కుల కమిటి

హైద్రాబాద్, మార్చి 12

పద్మభూషణ, నవాబ్ కైయార్ జంగ్‌బహద్దర్ నేతృత్వంలో మహిళా ఆస్పత్రుల సంక్షేమ కార్మికుల కమిటి మార్చి 9 వ తేదీన మెడికల్ కాలేజి గ్రౌండ్స్‌లో ఒక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినది. దీనిపైవచ్చిన ఆదాయం ఉస్మానియా మరియు నీలోఫర్ ఆస్పత్రులకు ఇవ్వబడును.

సంయుక్త మహారాష్ట్ర సమితి కార్యదర్శి ఎస్. ఎమ్. జోషి నిన్న విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

కావలెను

నల్లగొండ, దేవరకొండ, సూర్యాపేట, హుజూర్ నగర్ మరియు నాగార్జునసాగర్ ప్రదేశమున మామూలు నిబంధనలు షరతులపై మా చక్కెర అమ్మకమునకు డీలర్ షిప్స్ కొఱకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అంగీకరింపబడిన డీలర్లకు ఫ్యాక్టరీద్వార వారి పాపులకు చక్కెర సప్లయి చేయబడును.

దరఖాస్తులు 1956 మార్చి 22 వ తేది వరకు మాకు అందవలెను.

అబిడ్ రోడ్
హైద్రాబాదు (ద)

మేనేజింగ్ ఏజంటు
నిజాంసుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్

టెండరు నోటీసు

హైదరాబాదు-దక్కన్ హైదరాబాదు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ యొక్క పవర్‌హౌస్‌లో నేరుగా వ్యాగన్లనుండి రోజూ 40 నుంచి 60 టన్నుల వరకు బొగ్గు బూడిదను తీసివేయడానికై ఒక సంవత్సరం వరకు నడిచే కంట్రాక్టు కొరకు సీలుచేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి. టెండర్లను నిర్ణీత ఫారాలపై దాఖలు చేయవలెను. ఫారాలను 1956మార్చి (18)వ తేదీవరకు ఆఫీసు పనిచేయు రోజులలో ఎప్పుడైనా ఫారం ఒక్కంటికి కల్దారు రూ. 1 చొప్పున చెల్లించి పైశాఖకు చెందిన స్టోర్సు సూపరింటెండెంటు వద్దనుండి పొందవచ్చును. టెండర్లు, హైదరాబాదు రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ సిటీ సర్కిల్, సూపరింటెండెంటు ఇంజనీరుకు 1956 మార్చి 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు అందజేయవలెను. పంపబడే టెండర్లపై "బొగ్గు బూడిద కొనుగోలు మరియు ఎత్తిపోయడానికై టెండర్లు" అని వ్రాయవలెను.

సకాలంలో వచ్చిన టెండర్లు 1956 మార్చి 21వ తేదీ ఉదయం 11 గంటలకు దిగువ పేర్కొనబడిన అధికారి కార్యాలయంలో హాజరగు టెండర్ల సమక్షంలో తెరవబడగలవు.

టెండరులలో హెచ్చుదానినిగాని లేక ఏదైనా టెండరునుగాని స్వీకరించుటకు ఈ అధికారి కట్టుబడి ఉండడు. స్వీకరింపబడిన టెండర్ల విషయంలో అతని నిర్ణయము అంతిమంగా ఉండగలదు.

(నం. ఎన్. భవనాని)
సూపరింటెండెంటు ఇంజనీర్
హైద్రాబాదు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ సిటీ సర్కిల్
హైదరాబాదు- దక్కన్.

నేటి రాత్రి నేటి రాత్రి
సెలెస్టియల్ వారి
జగద్గురు
శంకరాచార్య
తారలు: అభిభట్టాచార్య, ఆశామాథుర్, సులోచనాఛటర్జీ, రమేష్‌సిన్హా, సప్రూ, క్రిష్ణకుమారి, రాజ్‌కుమార్.
దర్శకత్వం: యస్. ఫతేలాల్. సంగీతము: అవినాశ్ వ్యాస్.
జమ్‌బుద్ మహల్ & హబీబ్
హైద్రాబాద్. నాందేడ్.
(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ ద్వారా విడుదల.

మార్చి 16 శుక్రవారము నుండి గొప్ప విడుదల.
తారా ఫిలిమ్స్ వారి
"షికార్"

తారలు; నిమ్మి, శేఖర్, మోతిసాగర్, బి పిన్ గుప్తా, స్మృతిబిశ్వాస్, జానివాల్కర్.
దీపక్ మహల్ క్రిష్ణా టాకీస్
నారాయణగూడ, గుల్జార్ హౌజ్.
(Screen) సిల్వర్ స్క్రీన్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఇదరు స్త్రీలు ఒకేవ్యక్తిని ప్రేమించిన గాథ.

బిమల్‌రాయ్ సమర్పించు
'దేవదాస్'
తారలు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, మోతీలాల్, సుచిత్రసేన్, బేబీనాజ్, నజీర్, హుసేన్,
ఆటల సమయము: 6-30, 9-30 గంటలకు.
రాయల్ హైద్రాబాద్. లిబర్టి హైద్రాబాద్.
చిత్రలేఖ, బీదర్. మెజిస్టిక్, జాల్నా.
Screen సినీకార్పొరేషన్ రిలీజ్

Edited printed Published by N. NarothamReddy M A at the Golkonda publications Ltd Hyderabad-D

ప్రణాళిక ప్రగతి నంబరు. 6
పరిశ్రమల అభివృద్ధి
పారిశ్రామికాభివృద్ధి విషయంలో భారతంలో నేడు మహత్తర మార్పులు కనబడుతున్నవి. ప్రథమ పంచవర్షీయ ప్రణాళిక సందర్భంలో ప్రభుత్వరంగంలోని ప్రధాన పరిశ్రమల అభివృద్ధి కొరకు 179 కోట్ల రూపాయలు ప్రత్యేకించబడ్డవి. కుటీర మరియు చిన్న పరిశ్రమలకు 533 కోట్ల రూపాయలు అందజేయబడింది. ఈ గురించి చెప్పవలసి వస్తే అసంఖ్యాకం. మన పరిశ్రమాభివృద్ధి నేటి ఆధునికదశకు అందుకొన్నది. అనగా, 1949 నాటి స్థితిని మించిపోయింది, స్వాతంత్ర్య ప్రాప్తికాలంకంటే, ఇప్పుడు 63% హెచ్చువున్నవి.

ప్రభుత్వంవారు అభివృద్ధి చేయదలచిన ప్రధాన పరిశ్రమలివి: పింగ్రీ ఎరువుల కార్మాగారం; రిహంద్ డోడోమోదర్ కార్మాగారం; ఆర్వా పట్టి సిమెంటుల కార్మాగారం; బారౌనీ పెట్రోలియం పరిశ్రమ కారాగారం; లక్నోలో రాగ్యాములు మరియు కొత్త కార్మాగారం; హిందుస్థాన్ కేబుల్స్; పెరంబూర్ రోడ్ ఫ్యాక్టరీ; ఆంధ్ర సిమెంటు ఫ్యాక్టరీ.

ఇప్పటి కప్పుడే దేశపు ఆర్థికవనరు అభివృద్ధి చెందిపోయినవి. రోడ్లు, ఓడలు, రేవులలో మహత్తరమైన మార్పు ఉత్పత్తి కర్మాగారాల స్థాపనలకొరకు ఏర్పాటుకు పూర్తి చేయబడుచున్నవి. సమాజపాయలో పరిశ్రమలన్నిటికి అభివృద్ధి కావించు విషయంలో, చిన్న చిన్న గృహ పరిశ్రమలకు ప్రత్యేక సహాయము ఇవ్వబడుతున్నది. ప్రారంభించబడ్డ ఇవన్నీ వెనుకవున్న వార్షిక ప్రణాళిక పంచవర్షంలో, నిర్దిష్టమైన ఫలితాలు మీద నిలిచి, మన పారిశ్రామిక పురోగతి సత్వరతో మరింతగా అభివృద్ధి చెందగలదు.